# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21, మార్చి 2026 | 16 పేజీలు


## సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా పండుగ రంజాన్

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, సేవాభావం ద్వారా సహనం, క్రమశిక్షణ, సౌభ్రాతృత్వాన్ని పెంపొం దిస్తుందని పేర్కొన్నారు. జకాత్ ద్వారా పేదలకు సహాయం చేయడం సమాజంలో సమానత్వాన్ని బలపరుస్తుందని తెలిపారు. భిన్న మతాలు, సంస్కృతులు ఉన్నా అందరం ఐక్యంగా జీవించడం మన సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ సామరస్యంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆనందం, ఆరోగ్యం, సుభిక్షం కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రకృతి అందాలను తొలగిస్తున్న పట్టింపేది

### ప్రకృతి అందాలు లూటీ..!?

### అడ్రస్ లేని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

**హైవే రోడ్డు సాకుతో మొరం** 2లో





# దందా

చిట్యాల, ప్రభాతవార్త: మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గుట్టలు ప్రకృతి అందాలకు నెలవుగా ఉన్నాయి. వెలిశాల గుట్టలుగా నామకరణం చేసుకొని రెండు మండలాల ప్రజలకు అహల్లాదాన్ని ఇచ్చే ఈ గుట్టలు కబ్జా దారుల కోరల్లో ఇరుక్కొని తరిగిపోతున్నాయి. గుట్టలను వదలని కబ్జాదారులు మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు ప్రకృతి అందాలకు గండి కొట్టి మట్టిని తరలిస్తూ అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్నారని మండలాల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారులు సంబంధిత అధికారుల జేబులు తడిపి, వేలాది టిప్పర్ల మట్టిని తరలించుకుపోయి అందాలను లూటీ చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

# నేడే రంజాన్...



2లో

పరకాల ప్రభాతవార్త : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ఉపవాసాలు ఉన్న ముస్లిలు నేడు పరకాల డివిజన్ వ్యాప్తం గా ఘనంగా జరుపుకోనున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గాలను ముస్తాబు చేశారు. నిరుపేదలకు విస్మరించ కూడదనే తాఖీదును అనుసరించి ప్రతి ముస్లిం తనకు తోచిన మేరకు ఫిత్రా(దానం) ఇస్తారు.

**శుక్రవారం సాయంత్రం కనిపించిన నెలవంక**

**ముగిసిన ఉపవాస దీక్షలు.. ముస్తాబైన ఈద్గాలు**

**ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధమైన ముస్లింలు**

### పంప్‌హౌస్ నుంచి ఏటీసి సెంటర్‌కు

# భారీ అక్రమ మట్టి రవాణా..

**ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కార్యకలాపాలు..!**

**సుమారు 50 నుండి 100 ట్రాక్టర్లతో భారీగా అక్రమ మట్టి రవాణా**

**ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న మట్టి మాఫియా...**

**ప్రేక్షక పాత్రలో సంబంధిత అధికార యంత్రాంగం...!**

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాటారం ప్రాంతంలో భారీ మొత్తంలో అక్రమ మట్టి రవాణా జరిగింది. పంప్‌హౌస్ నుంచి ఏటీసి సెంటర్ వైపు అనేక ట్రక్‌లు, ట్రాక్టర్‌ల ద్వారా మట్టిని అక్రమంగా తరలించారు. స్థానికులు ఈ కార్యకలాపాలను గమనించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా మట్టి రవాణా కొనసాగింది. పంప్‌హౌస్ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల నుంచి మట్టిని భారీగా తవ్వి, ఏటీసి సెంటర్ వైపు తీసుకువెళ్లారు.



2లో

## పంప్‌హౌస్ నుంచి ఏటీసి సెంటర్‌కు

# భారీ అక్రమ మట్టి రవాణా..

ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కార్యకలాపాలు..!

సుమారు 50 నుండి 100 ట్రాక్టర్లతో భారీగా అక్రమ మట్టి రవాణా

ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న మట్టి మాఫియా...

ప్రేక్షక పాత్రలో సంబంధిత అధికార యంత్రాంగం...!

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాటారం ప్రాంతంలో భారీ మొత్తంలో అక్రమ మట్టి రవాణా జరిగింది. పంప్‌హౌస్ నుంచి ఏటీసి సెంటర్ వైపు అనేక ట్రక్‌లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలించారు. స్థానికులు ఈ కార్యకలాపాలను గమనించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా మట్టి రవాణా కొనసాగింది. పంప్‌హౌస్ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల నుంచి మట్టిని భారీగా తవ్వి, ఏటీసి సెంటర్ వైపు తీసుకువెళ్లారు. ఈ రవాణాలో పాల్గొన్న వాహనాలు సంఖ్య 100కి పైగా ఉండవచ్చని స్థానికులు తెలిపారు. అక్రమంగా జరిగిన ఈ కార్యకలాపాలు పర్యావరణానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం సృష్టిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాటారం



ప్రాంతంలోని నివాసులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. "ఈ అక్రమ రవాణా భూమి దుకాణం, నీటి వనరులకు దెబ్బ తీస్తోందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే దర్యాప్తు చేసి, నేరారోపణలు పెట్టాలి" అని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారుల నుంచి అధికారిక ప్రతిస్పందన లభించలేదన్నారు. తెలంగాణలో అక్రమ మట్టి రవాణా ప్రవేశపెట్టిన 2018 చట్టం ప్రకారం, ఇలాంటి కార్యకలాపాలకు జరిమానా, జైలు శిక్షలు విధించ వచ్చున్నారు . మైనింగ్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ అధికారులు ఈ విషయంలో దర్యాప్తు చేయాల్సిన అవకాశం ఉందని తెలియ జేశారు. స్థానికులు శుక్రవారం జరిగిన రవాణా వీడియోలు, ఫోటోలను సేకరించి అధికారులకు సమర్పించినట్లు తెలుస్తుంది. సంబంధిత అధికారులు అయినా తహసీల్దార్, ఎస్ఐ, మైనింగ్ ఇన్‌స్పెక్టర్ ఈ ఫిర్యాదుని గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రకృతి అందాలను తొలగిస్తున్న పట్టింపేది...

హైవే రోడ్డు సాకుతో నిత్యం కొనసాగుతున్న మొరం దందా.....

కబ్జా కూరల్లో ప్రకృతి అందాలు లూటీ.....!?

అడ్రస్ లేని రెవెన్యూ, మైనింగ్ అధికారులు.

చిట్యాల, ప్రభాతవార్త:

మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గుట్టలు ప్రకృతి అందాలకు నెలవుగా ఉన్నాయి. వెలిశాల గుట్టలుగా నామకరణం చేసుకొని రెండు మండలాల ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చే ఈ గుట్టలు కబ్జా దారుల కోరల్లో ఇరుక్కొని తరిగిపోతున్నాయి. గుట్టలను వదలని కబ్జాదారులు మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు ప్రకృతి అందాలకు గండి కొట్టి మట్టిని తరలిస్తూ అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్నారని మండలాల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారులు సంబంధిత అధికారుల జేబులు తడిపి, వేలాది టిప్పర్ల మట్టిని తరలించు కుపోయి అందాలను లూటీ చేస్తున్నారని విమర్శలు గుర్తిస్తున్నారు. ఇప్పటికే కైలాపూర్ గ్రామ శివారు ప్రాంతంలోని ఓ గుట్టను పూర్తిగా నేలమట్టం చేశారు. ప్రకృతి అందాలను అక్రమంగా పట్టాలు చేసుకుని, వెలిశాల గుట్టలను ఖాళీ చేయడం పరిపాటిగా మారిందని టేకుమట్ల, చిట్యాల మండలాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి అందాల లూటీ విషయంలో రెవిన్యూ, మైనింగ్, పోలీస్, జిల్లా పెద్ద అధికారుల చేతివాటం ఉన్నట్లు ఆరోపణలు గుప్పిస్తు న్నారు. అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడితే అధికారుల జేబులు నిండు తాయి తప్ప, తిరిగి ఆ అందాలను పొందలేమని ప్రజలు వాపోతున్నా రు. అక్రమంగా కోట్లాది రూపాయల టెండర్లను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్లు మట్టిపై కన్నేసి ప్రకృతి అందాలను కొల్లగొట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ ప్రకృతి అందాలను ఆక్రమించుకునేందుకు కొంతమంది వ్యాపా రస్తులు ప్రయత్నిస్తుండగా, ముఖ్య నేతలు ఈ అందాలను అక్రమంగా కబ్జా చేసి కొనుగోలు చేసినట్టుగా చర్చలు జరుగుతున్నాయి. గతంలో ఈ ప్రకృతి అందాల సమీపంలో అపారమైన ఖనిజ సంపద ను మైనింగ్ అధికారులు గుర్తించారు. సెవెన్ స్టార్, ఎవరెస్ట్ పేర్లతో విజయవాడకు చెందిన బడ కాంట్రాక్టర్లు భూములను కబ్జా చేసి ఇక్కడ లభ్యమైన ల్యాటెట్, డోలో మైట్, ఐరన్ ఓవర్ లాంటి ఖనిజ సంపదను ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. ఇక్కడ ఫారెస్ట్ కు సంబంధించిన భూములను సైతం అక్రమార్కులు అందిన కాడికి దండుకుని కబ్జాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందిం చి, అక్రమంగా తరలిపోతున్న మట్టి రవాణాను అడ్డుకోవాలని రెండు మండలాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి అందాలను కొల్లగొట్టే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ శాఖ అధికారు లను వివరణ కోసం ప్రయత్నించ గా అందుబాటులోకి రాలేదు.

## నేడు రంజాన్

శుక్రవారం సాయంత్రం కనిపించిన నెలవంక

ముగిసిన ఉపవాస దీక్షలు.. ముస్తాబైన ఈద్గాలు

ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధమైన ముస్లింలు

పరకాల ప్రభాతవార్త :

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ఉపవాసాలు ఉన్న ముస్లింలు నేడు పరకాల డివిజన్ వ్యాప్తం గా ఘనంగా జరుపుకోనున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గాలను ముస్తాబు చేశారు. నిరుపేదలకు విస్మరించ కూడదనే తాకీదును అనుసరించి ప్రతి ముస్లిం తనకు తోచిన మేరకు ఫిత్రా(దానం) ఇస్తారు. పేద, ధనిక వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులందరి తరపున ఫిత్రా చెల్లించాలనే వారి ఫర్జ్ (నియమం). రంజాన్ చివరి ఉపవాసం రోజు నెలవంక చూశాక ఈద్ నమాజ్‌కు వెళ్లే ముందు ఫిత్రా చెల్లిస్తారు. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన లు చేస్తారు. ఈద్గాల్లో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా వింటారు.

### మార్కెట్‌లో సందడి...

రంజాన్ వస్త్రాలు, వస్తువుల కొనుగోళ్లతో రెండు, మూడు రోజుల నుంచి మార్కెట్ సందడిగా మారింది. ముస్లింలు షాపింగ్ చేస్తూ బిజీగా గడుపుతు న్నారు. గిరాకీ బాగుంటుందని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర లు పెరిగాయంటూ కొనుగోలుదారులు వాపోతున్నారు. వస్త్ర, వ్యాపార సము దాయాలు జన జాతరను మరపిస్తున్నాయి. పురుషులు బట్టలు, టోపీలు, అత్తర్లు, స్ప్రేలు, భుజాలపై టవల్స్, స్వీట్లు, సేమియాలు, స్త్రీలు బట్టలు, గాజులు, సుర్మా, మెహందీ, అలంకరణ సామగ్రి కొంటు న్నారు. గృహాలం కరణ సామగ్రికి గిరాకీ పెరిగింది. లాల్చీలు, పైజామాలు రెడీమేడ్‌గా లభ్యమౌతుండడంతో కొనడానికి ఆసక్తి కనబరు స్తున్నారు.

### నెలవంక దర్శనంతో నెలకొన్న సందడి...

నెలవంక దర్శనమిచ్చింది. మసీదులు, ముస్లిం గృహాల్లో సందడి నెలకొంది. ముస్లింల ముఖాల్లో ఆనందోత్సాహాలు కనిపించాయి. శుక్రవారం రాత్రి నమాజుల అనంతరం నెలవంక కనిపించడంతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సూచకంగా భావించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలింగనాలు చేసుకున్నారు.

## రూ.50.81 కోట్లతో మునిసిపల్ బడ్జెట్

( పరకాల ప్రభాతవార్త )




పరకాల మునిసిపల్ 202627 ఆర్థిక సంవత్సర రూ.50.81 కోట్ల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శుక్రవారం పురపాలక సంఘం సమావేశ మందిరంలో మునిసిపల్ చైర్మన్ పాపుశెట్టి సునీల్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించగా కమిషనర్ అంజయ్య బడ్జెట్‌ను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. ఆస్తి పన్ను రూ.3.72 కోట్లు, అద్దెల ద్వారా రూ.1.71 కోట్లు, పారిశుధ్య విభాగం రూ.21.00 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం రూ.2.57 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం రూ.45.15 లక్షలు , నాన్ ప్లాన్ గ్రాంట్ 2.30 కోట్లు, ప్లాన్ గ్రాంట్ 2.41కోట్లు, ఇతరగ్రాంట్ 2.41 కోట్ల ఆదాయంతో అంచనా బడ్జెట్‌ను రూపొందించారు. వేతనాలు రూ.2.93 కోట్లు, విద్యుత్ చార్జీలు రూ.59.50 లక్షలు , శానిటేషన్ రూ.97.20 లక్షలు , హరితహారానికి రూ.1.02 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ రూ.62.60 లక్షలు , పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు రూ.3.లక్షలు ,వార్డుల పనులకు రూ. 85.లక్షలు, పాలన ఖర్చులు 1.01కోట్లు, నాన్ గ్రాంట్ 2.3కోట్లు, ప్లాన్ గ్రాంట్ 1.56కోట్లు, ఇతరత్రా ఖర్చులతో రూ. 2.15 కోట్ల వ్యయం అవుతుందని అంచనా బడ్జెట్‌లో పొందుపరిచారు. ఈ బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు ఆమోద ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ వాస్తవిక బడ్జెట్ రూపొందించామని, ప్రతిపాదించిన అంచనాలకు అనుగుణంగా నిధులు సమీకరించడంతో పాటు నిర్దిష్టమైన పనులు చేపట్టి సకాలంలో ఖర్చు చేయుటలో శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో కౌన్సిలర్లు సమావేశంలో అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించి సూచనలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతున్నదని, ఇకముందు కూడా అందరం అభివృద్ధి పథంలో చేయి చేయి కలిపి పనిచేద్దామని అన్నారు. అనంతరం జరిగిన పురపాలక సంఘ సాధారణ సర్వ సభ్య సమావేశంలో పలు ఎజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ దివ్య , మునిసిపల్ కమిషనర్ అంజయ్య , కౌన్సిలర్లు, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి

పరకాల మార్చి 20 (ప్రభాతవార్త )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం సోదరి,సోదరులకు ఆయన రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షపాతి అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల నేడు ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, వారు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని, ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పేద ముస్లింలకు ప్రభుత్వం తరపున తోఫాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,,సీనియర్ నాయకులు,,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# సామాజిక అంశాలే కవుల ప్రాధాన్యత కావాలి

**జనగామ కల్చరల్, మార్చి 20 ప్రభాతవార్త**

సామాజిక అంశాలను ఇతివృత్తంగా తీసుకుని కవులు ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని సలాం జనగామ పుస్తక రచయిత సాంబరాజు యాదగిరి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనం పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి మాట్లాడుతూ సామాజిక కవి సమ్మేళనాన్ని ఒక సామాజిక స్పృహ కలిగిన టీఎస్‌యుటీఎఫ్



లాంటి ఉపాధ్యాయ సంఘం నిర్వహించడం సంతోషించదగిన విషయమని, సమాజ నిర్మాణంలో కవులపాత్ర కీలకమని , సామాజిక అంశాలను ఇతివృత్తంగా తీసుకుని రచనలు చెయ్యడం, పేద, కార్మిక, కర్షక వర్గాలకు అండగా ఉండేలా తమ కవితల ద్వారా ప్రభుత్వం మేల్కొనేలా చెయ్యడం ఉండాలని కోరారు. సమావేశంలో 32మంది కవులు వివిధ సామాజిక అంశాలమీద రాసిన కవితలని వినిపించారు. చాలావరకు మధ్య ప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధాన్ని కవితా శీర్షికగా ఎంచుకుని రచనలు చేశారు. ఆ తదుపరి కవులందరిని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, వెంకటేష్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ రాష్ట్ర డైరెక్టర్ ఆకుల శ్రీనివాసరావు, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం రాష్ట్ర బాధ్యులు బుర్ర రమేష్ , ఎస్సీ,ఎస్టీ,ఉపాధ్యాయ సంఘం బాధ్యులు షాధ రవి, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బచ్చన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త :**



ప్రజాపాలనలో రైతు ఉత్సవాలలో భాగంగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ సందర్శన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ మండల అధికారి విధ్యాకర్‌రెడ్డి తెలిపారు. నర్మెట్ట గ్రామం నంగునూరు మండలం సిద్దిపేట జిల్లాలో ఈ నెల 20నుండి 22 వరకు నిర్వహించనున్న ప్రజాపాలనలో రైతుఉత్సవాలలో భాగంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శన కొరకు మూడురోజుల పాటు బచ్చన్నపేట పాలకేంద్రం వద్ద నుండి ఉదయం 9.30గంటలకు రెండు బస్సులను వ్యవసాయ శాఖ తరపున నియమించడం జరిగిందన్నారు. ప్రతి బస్‌కి ఒక వ్యవసాయ అధికారి, పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర డిపార్ట్మెంట్ వాళ్లని కూడా ఇన్‌చార్జి గా ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజా ప్రతినిధులు, ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులు అందరూ కూడా తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## నర్సరీని పరిశీలించిన డీపీవో



**దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త**

మల్లంపల్లి గ్రామంలో శుక్రవారం నర్సరీని డీపీవో కల్పన పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను పరిశ్శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని లెక్కల అరుంధతి, మండల పంచాయతీ అధికారి మోడెం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి పాల్గొన్నారు.

## కేజీబీవీలో వైద్య శిబిరం

**దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త**

99 రోజుల ప్రజాపాలనలో భాగంగా మల్లంపల్లి కేజీబీవీ హాస్టల్లో



స్పెషలిస్ట్ డాక్టర్ వీరేన్, ఆర్బిఎస్కె డాక్టర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుండా రవీందర్, ఎన్.ఎం దివ్య ఎ.ాంమెని స్ట అన్నపూర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థినీలకు పరీక్షలు నిర్వహించి రక్తహీనతకు సంబంధించిన హిమోగ్లోబిన్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల, స్టాఫ్ పాల్గొన్నారు.

## శంకరం తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చెన్నారావుపేట,మార్చి 20,ప్రభాతవార్త**

మండలంలోని శంకరంతండ గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు లక్షలతో మంజూరైన రోడ్డు పనులను మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ లావణ్య హనుమా నాయక్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని జీవో లేని రోడ్లు మంజూరి చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్తుందన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ది కుంటు పడిందని ప్రజా పాలనలో తండాలు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు మైబు సింగ్ రాథోడ్,మోహన్ నాయక్,క్రిష్ణ చైతన్య, కనకమల్లు రంజిత్, పత్ని రవి, బాలు నాయక్, ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు బండి హరీష్, ఉప సర్పంచ్ చందా నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి అంబేద్కర్ చిత్రపటం బహుకరణ



**చెన్నారావుపేట,మార్చి 20,ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత మగ్దంపురం గ్రామపంచాయతీకి యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.చిత్రపటాన్ని అందుకున్న అనంతరం సర్పంచ్ నను మాస కరుణాకర్,ఉప సర్పంచ్ అలవాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జన్ను రమేష్,యువ జ్యోతి యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి మాదాసి రమేష్,ప్రచార కార్యదర్శి పరికి నవీన్,ముఖ్య సలహాదారులు గుర్రం స్వామి,కమిటీ సభ్యులు మాదాసి సునీల్,అల్వాల అరుణ్, సుంకరి కార్తీక్, చెరుపెల్లి అభిషేక్,మాదాసి చింటు తదితరులు పాల్గొన్నారు.




## కళాశాల, పాఠశాలల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించవద్దు

**దేవరుప్పుల, మార్చి 20 ప్రభాతవార్త :**



కళాశాల, పాఠశాలల సమీపంలో పాన్‌షాపులను నిర్వహిస్తూ పొగాకు ఉత్పత్తులను విక్రయించవద్దని దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ తెలిపారు. వరంగల్ సిపీ ఆదేశాల మేరకు ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ సిగరెట్, గుట్కా, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం కోల్కొండ గ్రామంలో పాఠశాల ఆవరణలో పాన్‌షాప్ నడుపుతున్న రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలోని పాన్‌షాపులతోపాటు, ఇతర కిరాణా షాపుల్లో కూడా విద్యార్థులకు, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించవద్దన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



**బచ్చన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త :**

బండనాగారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.హేమరాణి కంప్యూటర్ బహుకరించారు. గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి తన ఉదార స్వభావంతో కంప్యూటర్‌ను పాఠశాలకు బహుమానరూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో బండనాగారం గ్రామ సర్పంచి ఇజ్జగిరి రాములు, ఉప సర్పంచి మల్లయ్య, గ్రామవార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, నర్సయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**రఘునాథపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి చాటుతాయని, హిందూ ముస్లింలు ఐకమత్యతో ఉండాలని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ



జెడ్పిటిసి సభ్యులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గాదే మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్ అన్నారు. సాయంత్రం రఘునాథపల్లి మండలకేంద్రంలోని మదిన మసీదులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సమావేశానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

**ఖానాపురం, మార్చి 20, ప్రభాతవార్త**

కొత్తూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ భూమి పూజా కార్యక్రమాన్ని జై భీమ్ యువజన పొదుపు సంఘం గౌరవ అధ్యక్షులు, న్యాయవాది కందికట్ల వీరేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. బౌద్ధ మత జెండాను ఆవిష్కరించారు. మహనీయుల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అంబేద్కర్ చెప్పిన బోధించు సమీకరించు పోరాడు నినాదంతో ముందుకు వెళ్దామని వచ్చేనెల 14 అంబేద్కర్ జయంతి వరకు విగ్రహాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతి, సర్పంచ్ జాటోతు వినోద్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# ఆపదలో ఉన్నవారికి అండగా మంత్రి శ్రీధర్ బాబు

## రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

మహాముత్తారం, మార్చి 20, ప్రభాతవార్త

పేదల పాలిట పెన్నిధిగా, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యే రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీ ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మంథని నియోజకవర్గం, మహాముత్తారం మండలం, వజీనపల్లి గ్రామానికి చెందిన భాషిక కోమలత గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని నిమ్స్



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలి పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుని సంప్రదించి సహాయం కోరారు. వారి పరిస్థితిపై తక్షణమే స్పందించిన మంత్రి, ప్రత్యేక చొరవ తీసుకుని రూ. 2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఈ ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకులు బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కష్టకాలంలో స్పందించి, ఇంత పెద్ద మొత్తంలో వైద్య సహాయం అందేలా చేసిన మంత్రి శ్రీధర్ బాబుకి భాషిక కోమలత కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఖిదుద్దిళ్ళ హస్తం పేదల నేస్తంఖి అంటూ వారు ఈ సందర్భంగా తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

## పలుగుల గ్రామపంచాయతీలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

మహాదేవపూర్, మార్చి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలుగుల గ్రామపంచాయతీలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాయబాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పదిహేను రోజులపాటు పారిశ్రామిక మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని భారతీయ మహిళా పారిశ్రామిక వేత్తల సంఘం ఆధ్వర్యంలో ఖిచిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి మరియు వేగవంతంఖి అనే అంశంతో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో మహిళలు చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని, చిన్నతరహా పరిశ్రమల స్థాపనలో ముందుకు రావడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎంపీడీవో, ఏపీఎం, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగారంలో ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త



జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీలో ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గంగారం గ్రామంలో ప్రతి కుటుంబం కూరగాయల సాగు మీద ఆధారపడి జీవనోపాధి పొందుతోందని తెలిపారు. తక్కువ కాలంలో ఆదాయం అందించే ముఖ్య పంటగా కూరగాయలు నిలుస్తాయని, సరైన ప్రణాళికతో సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. సీజన్‌కు అనుగుణంగా సరైన రకాలు ఎంపిక, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య ఎరువులు, తగిన నీటి నిర్వహణ, మల్చింగ్ వంటి పద్ధతులు అనుసరిస్తే దిగుబడి, నాణ్యత పెరుగుతాయని వివరించారు. ఇంటి వద్ద చిన్న స్థాయి కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పోషకాహారం, అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు తెలియజేశారు. చీడపీడల నియంత్రకూరగాయల పంటల్లో కనిపించే చీడపీడలు, వ్యాధులను సమయానికి గుర్తించి, సమగ్ర కీటక నియంత్రణ పద్ధతులు అనుసరిస్తే ఖర్చు తగ్గి మంచి దిగుబడులు సాధ్యమని చెప్పారు. ప్రభుత్వ పథకాలుఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలు, ముఖ్యంగా కూరగాయల సాగును ప్రోత్సహించే కార్యక్రమాల గురించి వివరించారు. రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కూరగాయల పందిరి నిర్మాణం చేపట్టిన రైతులకు ప్రోత్సాహకాలు, ఉచిత మినీ కిట్‌లను గ్రామ సర్పంచ్ బండం శోభారాణి రాంరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన విస్తరణాధికారి, రాందాస్ గారు, రైతులు, ఇతరులు పాల్గొన్నారు.

## కాటారం డివిజన్ పాస్టర్స్ కమిటీ నూతన అధ్యక్షుడిగా యాళ్ల సుందర్ రావు

### ఐదు మండలాల పాస్టర్ల సమక్షంలో నియామకం

### చర్చీల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని బెరాక గుడ్ న్యూస్ చర్చిలో శుక్రవారం కాటారం డివిజన్ పాస్టర్స్ కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. మాజీ అధ్యక్షుడు డేవిడ్ మార్క్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో డివిజన్‌లోని ఐదు మండలాల పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ నూతన అధ్యక్షుడిగా యాళ్ల సుందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీలోని ఇతర కీలక బాధ్యతలకు ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది:ఉపాధ్యక్షుడుగా జాన్ పాల్,సెక్రటరీగా జోషి,జాయింట్ సెక్రటరీగా బి. ప్రకాష్,ట్రెసరర్గా బన్సీ లాల్,జాయింట్ ట్రెసరర్ గా రమేష్,అడ్వైజర్లుగా ఏకు సతీష్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా బాబురావు, అభిషేక్, సి.హెచ్. జాన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు డేవిడ్ మార్క్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాటారం డివిజన్‌లోని చర్చిల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చర్చిల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన సానుకూ లంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యాళ్ల సుందర్ రావు మాట్లాడ ుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పాస్టర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో అందరినీ కలుపుకుని పోతూ, క్రైస్తవ సోదరుల సంక్షేమం కోసం, చర్చిల అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కాటారం మండల పాస్టర్స్ అధ్యక్షుడు దానియేలు, మహాముత్తారం అధ్యక్షుడు తిమోతి, లూకా ఐదు మండలాల అధ్యక్షులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## ఆదివారం పేట అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆదివారం పేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శుక్రవారం ఘనంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆతుకూరి రాజబాబు, గౌరవ అధ్యక్షులుగా తోటపల్లి రాజబాబు, ఉపాధ్యక్షులుగా ఆత్కూరీ సురేష్, ఆత్కూరి వెంకటేష్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా సిగ్గేమ్ రాహుల్, కోశాధికారిగా డోంగిరీ రవి బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగా అట్టల రాకేష్, కుమ్మరి స్వామి, డోంగిరి స్వామి, చిలుముల శివప్రసాద్, దుర్గం మహరాజ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడుతూ.. గ్రామంలోని దళిత యువత అంతా ఐక్యంగా ఉండి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడాలని నూతన కమిటీకి సూచించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన అధ్యక్షులు రాజబాబు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధిలో యువజన సంఘం తరపున ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.



### జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో

# సెల్ఫీ విత్ డాటర్ పోటీకి తయారు..!

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖిబేటీ బచావో – బేటీ పడావోఖి కార్యక్రమంలో భాగంగా ఖిసెల్ఫీ విత్ డాటర్ఖి పోటీని నిర్వహిస్తామని జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. పాల్గొనేవారు తమ కుమార్తెలతో కలిసి సెల్ఫీ తీసుకుని, మార్చి 22న సాయంత్రం 5 గంటలలోగా పంపాలని ఆమె ప్రకటనలో కోరారు. పోటీలో పాల్గొనాలనుకునేవారు తమ ఖిసెల్ఫీ విత్ డాటర్ఖి ఫోటోను తీసుకుని, పూర్తి వివరాలతో (పేరు, చిరునామా, ఫోన్ నంబర్ మొదలైనవి) 9848920828 నంబర్‌కు వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా పంపవచ్చునని తెలిపారు. ఎంపికైన ఉత్తమ సెల్ఫీలకు ఆకర్షణీయ బహుమతులు అందజేయబడతాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం మహిళలు, పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# మానవత్వానికి మారు పేరు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు

**-నర్సంపేట కండక్టర్ కుటుంబానికి రికార్డు స్థాయిలో రూ. 5,21,936 లక్షలు అందజేత**

**-ఆర్టీసీలో హెల్పింగ్ హ్యాండ్స్ ఏర్పాటు: డాక్టర్ గొలనకొండ వేణు**

నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త

ఇటీవల నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా, యావత్తు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు రికార్డు స్థాయిలో మొట్ట మొదటి సారిగా ఆ కుటుంబానికి 5 లక్షల 21 వేల 936 రూపాయలను గొలనకొండ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం అందించి స్ఫూర్తిగా నిలిచారు. వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ నర్సంపేట డిపోలో గత 15 సంవత్సరాలుగా కండక్టర్ గా పని చేశాడు. జనవరి 20న అతను బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు. ఎంతో భవిష్యత్తు గల అట్టి యువకుడు చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అభం శుభం తెలియని ఇద్దరు చిన్న పిల్లలు ఆద్య (9), అభినవ్ (7), భార్య భవాని దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. వీరి యొక్క కుటుంబ పరిస్థితికి చలించిన అదే డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు తన ఫోన్ పే నెంబర్ తో రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్టీసీ వాట్సాప్ గ్రూపులలో చేరవేసి సహాయం కోరారు. దీనికి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మానవతమూర్తులు



ముందుకు వచ్చి స్పందించారు. సుమారు 85 డిపోల నుండి 1,000 మందికి పైగా అత్యధిక సంఖ్యలో స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అంతే కాకుండా ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు కూడా స్పందించారు. వీరికి తోడు అద్దె బస్సు డ్రైవర్లు, ఇతరులు కూడా మానవత్వంతో ముందుకు వచ్చి ఔదార్యం చాటారు. 5 లక్షల రూపాయలను భవిష్యత్తులో రాజ్ కుమార్ కూతురు ఆధ్య పెళ్లి నిమిత్తం నర్సంపేట పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశారు. మిగతా రూ. 21,936 రూపాయలను భార్య భవానికి అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రతి ఒక్కరికి వేణు కృతజ్ఞతలు **తెలియజేశారు.**

**-ఆర్టీసీలో హెల్పింగ్ హాండ్స్ ఏర్పాటు: డాక్టర్ గొలనకొండ వేణు**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో హెల్పింగ్ హాండ్స్( ఆర్టీసీ ఉద్యోగుల ఆపన్న హస్తం ) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొలనకొండ వేణు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హెల్పింగ్ హ్యాండ్స్ రాష్ట్ర కమిటీని ప్రకటించారు. భవిష్యత్తులో క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలను లక్షల్లో ఆదుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. దీనికి ప్రతి నెల ఆర్టీసీ ఉద్యోగుల నుండి 50 రూపాయలను కోరుతున్నాడు. ఈ కార్యక్రమంలో యాసం రంజిత్ యాదవ్, ఎ. యుగేందర్, సంతోష్ కుమార్ లకావత్, వై. నాగరాజు, ముత్యాల రవీందర్, కందికొండ మోహన్, వేమునూరి గణేష్, ఎన్సీ ఈ రాజు, ఎం.ఎస్.రావు, పెద్ది రవీందర్, బొడిగె రాజు, మంద రాజు, కేఎస్. రావు, నల్ల శ్రీనివాస్, జె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



పరకాల మార్చి 20 (ప్రభాత వార్త )

పట్టణంలో మృతి చెందిన కుటుంబాలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శనిగరం రజిని నవీన్ పరామర్శించారు. పరకాల మున్సిపాలిటీ 17వ వార్డు మల్లారెడ్డిపల్లి కాలనీకి చెందిన గుర్రం కిషన్ తల్లి గుర్రం పుష్ప అకాల మరణం చెందారు. అలాగే మున్సిపాలిటీ సిబ్బంది బుస్సా కుమార్ తండ్రి ఐలయ్య అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రేగూరి విజయపాల్ రెడ్డి, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శనిగరం రజిని నవీన్ చేరుకొని మృతదేహాలను సందర్శించి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోటం భద్రయ్య, ఎండీ అల్తాఫ్, అడ్వకేట్ సుజయ్ రాణా, పల్లెబోయిన రంజిత్, రాయబారపు అనిల్, చెట్టి ఏసుదాసు, దామ శివ, ఏఎంసీ డైరెక్టర్ నక్క చిరంజీవి, తోట రవీందర్, కనుకుంట్ల రాజేష్, మహిళా నాయకురాలు ఎండీ షాహిన్, బండారి కోమల, కనుకుంట్ల లక్ష్మి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

# మార్కెట్ చైర్మన్ చందపట్ల రాజిరెడ్డి



పరకాల మార్చి 20 (ప్రభాత వార్త )

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనిపరకాల వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ చందపట్ల రాజిరెడ్డి కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పరకాల మండలంలోని పోచారం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని పరకాల మార్కెట్ కమిటీ చెర్మెన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించ డానికి ప్రభు త్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పం పిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని తెలిపారు. అనంతరం పశు వైద్యుడు వినయ్ పోషకులు పాటించాల్సిన మెళకువలను వివరించారు. పశు పోషకుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం బర్రెలు, దూడలు, గొర్రెలకు అవసరమైన పరీక్షలు చేశారు. తదనంతరం పాడి రైతులకు లివర్ టానిక్, ఖనిజ లవణ మిశ్రమ దాణాలను అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మార్కెట్ సూపర్వైజర్ వేణు గోపాల్, గ్రామ సర్పంచ్ పెంతల మధుకర్, ఉపసర్పంచ్ కొలపాక చందు డాక్టర్స్ వినయ్, శ్రీరామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడిమే రాజయ్య, పెండ్యాలకుమారస్వామి, దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి, చంద్రమోళి, రైతులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా పారిశుధ్యం

**పల్లెల కంటే దుర్భరంగా పలు కాలనీలు**

**పట్టించుకోని యంత్రాంగం**

(పరకాల ప్రభాతవార్త )

పరకాల పురపాలక సంఘం పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం దర్శనమిస్తున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణలో నాడు స్వచ్ఛ సర్వేక్షణలో అనేక ర్యాంకులు సాధించిన పరకాల మున్సిపల్ .. నేడు నిర్వహణ లోపంతో కునారిల్లుతున్నది. ప్రజలలో అవగాహన కొరవడంతోపాటు అధికారుల నిర్లక్ష్యంతో రోడ్ల పైన చెత్త దర్శనమిస్తున్నది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలి దుమారంతో చెత్తాచెదారం రోడ్లపైకి వచ్చి చేరుతున్నడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై పారేసిన చెత్తతో దుర్గంధం వెదజల్లుతుండటంతో ముక్కు మూసుకొని వెళ్లవలసిన పరిస్థితి నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు సరైన రీతిలో పర్యవేక్షణ లేకపోవడంతో పాటు ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని విమర్శలున్నాయి. అభివృద్ధిని



గాలికొదిలేసిన పాలకవర్గం....కొత్త పాలకవర్గం వచ్చాక సమస్యలు తీరుతాయని ఆశించిన పరకాల పట్టణ ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. 22 వార్డుల్లో సమస్యలు గుట్టల్లా పేరుకుపోతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఎన్నికల్లో పెట్టిన ఖర్చును ఎలా రాబట్టుకోవాలన్న ధ్యాస తప్ప, పట్టణాభివృద్ధిపై పాలకవర్గానికి పట్టింపు లేదని విమర్శలు వస్తున్నాయి. అభివృద్ధిని గాలికొదిలేసి స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని పట్టణవాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ తీరుతో సామాన్య ప్రజలు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు.

పన్నుల వసూళ్లలో వేగం.. పనుల్లో నత్తనడక..'వసూళ్ల ఫుల్.. అభివృద్ధి నిల్' అన్న చందంగా మున్సిపల్ అధికారుల తీరు ఉంది. ఇంటి పన్నులు వసూలు చేయడంలో చూపించే ఉత్సాహం పారిశుధ్య పనులపై చూపకపోవడం గమనార్హం. సకాలంలో మున్సిపల్ చెత్త బండి రాకపోవడమే అని పలువురు తెలుపుతున్నారు. అంతే కాకుండా సకాలంలో మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించక పోవడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. తద్వార ఇండ్లలో దోమలు చేరి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలు కోరుతున్నారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

పరకాల మార్చి 20 (ప్రభాతవార్త )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం సోదరి, సోదరులకు ఆయన రంజాన్ తోఫా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షపాతి అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల నేడు ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన ధీమా



వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, వారు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని, ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పేద ముస్లింలకు ప్రభుత్వం తరపున తోఫాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతి నిధులు,, సీనియర్ నాయకులు,, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై మంత్రి సీతక్క సమీక్ష

**వేసవిలో తాగునీటి సరఫరాపై కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు.**

**గ్రామస్థాయిలో నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు.**



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.వేసవి కాలంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ పనితీరుపై మంత్రి సీతక్క సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ దివ్య దేవరాజన్, ఇంజినీర్ ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరా పరిస్థితి, నీటి నిల్వలు, పంపిణీ వ్యవస్థపై అధికారులు సమగ్ర వివరాలు సమర్పించారు. ప్రధాన రిజర్వాయర్లు, సోర్స్ పాయింట్ల వద్ద తగిన నీటి నిల్వలు ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి కొరత తలెత్తే అవకాశాలు లేవని తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన "సమ్మర్ స్పెషల్ డ్రైవ్" విజయవంతంగా పూర్తయ్యిందని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా అంతరాయం లేకుండా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. మంత్రి ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, సర్పంచులతో నేరుగా సంప్రదింపులు జరుపుతూ రోజువారీ నీటి సరఫరాపై సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 శాతం సర్పంచులతో మాట్లాడి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని, వారంతా సరఫరాపై సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పైపులైన్ మరమ్మతులు లేదా ఇతర పనులు చేపట్టాల్సి వచ్చినప్పుడు గ్రామస్థులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు.మిషన్ భగీరథ అందుబాటులో లేని మారుమూల గ్రామాలు, ఆదివాసీ గూడాల్లో తాగునీటి అవసరాలను గుర్తించి వెంటనే బోర్లు, బావులు తవ్వాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా పాండ్లు తవ్వడం ద్వారా నీటి వనరులను పెంపొందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి అందుబాటును కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క తెలిపారు.




## శాంతి, సౌహార్ద్రానికి ప్రతీకగా ఈద్ పండుగ.

**రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ దివాకర టి.ఎస్. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనం, సేవాభావం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకాంక్షించారు.

## విద్యుత్ సేవల్లో డిజిటల్ విప్లవం

**లైన్ క్లియర్ యాప్‌తో భద్రతకు కొత్త బాట.**

**విద్యుత్ ప్రమాదాల నివారణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారం.**

**సిబ్బంది భద్రతకు కీలకమైన ఎల్సీ యాప్..**

**ఎస్ఈ ఏ. ఆనందం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు క్షేత్రస్థాయి ఉద్యోగుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు విద్యుత్ శాఖ "ఎల్సీ (లైన్ క్లియర్)" యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. ఆనందం తెలిపారు. ఈ యాప్ విద్యుత్ రంగంలో పనిచేసే సిబ్బంది భద్రతకు కీలకంగా మారిందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో తప్పుడు ఫీడర్ ఎంపిక, పంపిణీ వ్యవస్థపై స్పష్టత లేకపోవడం, సమాచార లోపం, మాన్యువల్ ప్రక్రియల్లో జాప్యం వంటి కారణాల వల్ల పలుసార్లు ప్రమాదాలు సంభవిస్తున్నా యని ఆయన చెప్పారు. ఈ సమస్యలన్నింటికి సమగ్ర పరిష్కారంగా ఎల్సీ యాప్ పనిచేస్తుందని వివరించారు. ఈ యాప్ ద్వారా లైన్ క్లియర్ అనుమతులు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జారీ అవుతాయి. సిబ్బంది పని చేయాల్సిన ఫీడర్, పంపిణీ లైన్ వివరాలు స్పష్టంగా యాప్‌లో కనిపిస్తాయి. తప్పుడు ఫీడర్ ఎంపికకు అవకాశం లేకుండా వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. అధికారులు, సిబ్బంది మధ్య రియల్‌టైమ్ సమాచార మార్పిడి సులభమవుతుంది. అలాగే ప్రతి లైన్ క్లియర్ జారీ, వినియోగం, రద్దు వివరాలు డిజిటల్‌గా నమోదు అవుతాయి. దీని వల్ల పారదర్శకత పెరుగుతుందని, వ్యవస్థపై నమ్మకం బలపడుతుందని ఎస్ఈ తెలిపారు.విద్యుత్ భద్రతకు పెద్దపీట వేస్తున్నామని, ఉద్యోగుల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి ఉద్యోగి ఎల్సీ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ యాప్ అమలు వల్ల విద్యుత్ ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయని, సంస్థలో జవాబుదారీతనం పెరిగిందని పేర్కొన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీసుకున్న చర్యల ఫలితంగా అంతరాయాలు తగ్గి, సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతోందని తెలిపారు. సిబ్బంది తమ పనులను సులభంగా, సౌకర్యవంతంగా నిర్వహించగలుగుతున్నారని వివరించారు.

## కోడిపందేల స్థావారాలపై పోలీసుల దాడులు

**పోలీసుల అదుపులో 6గురు పందెం రాయుళ్లు**

**కొంత మంది పందెం రాయుళ్లు పోలీసులను చూసి పరారు**



**పసర.ఎస్.ఐ. తాజుద్దీన్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పసర ఎస్.ఐ. తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు మోట్లగూడెం అటవి ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న, కోడిపందాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారంతో చేపట్టిన ఈ దాడుల్లో 6 గురిని అదుపులోకి తీసుకున్నారు. దాడి సమయంలో మరో కొంత మంది పోలీసులు చేరుకున్న విషయాన్ని గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొన సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రనమగా కోడిపందాలు నిర్వహించడం చట్ట విరుద్ధం. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సైలు సతీష్, ఆంజనేయులు, ఏ.ఎస్.ఐ. నరోత్తం రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుకు ప్రోత్సాహకాలు

**రైతులకు పలు రాయితీలు.**

**డ్రోన్లు, విత్తనాలు, చెరువులకు సబ్సిడీలు.**

**వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే లక్ష్యం:**

**ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**ములుగు జిల్లాలో పామాయిల్ సాగు విస్తరణకు రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు ఆత్మ ములుగు డివిజన్ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి తెలిపారు. ములుగులోని రైతు వేదికలో ఆత్మ డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణను ప్రోత్సహించేందుకు త్వరలో జిల్లా స్థాయిలో వెయ్యి మంది రైతులతో కిసాన్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలాల వారీగా రైతులకు అవగాహన సదస్సులు కూడా చేపడతామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించిందని వెల్లడించారు. వీటిని మహిళా సంఘాలు, రైతు ఉత్పాదక సంస్థలు, పిఎసిఎస్‌లకు రాయితీపై అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల రైతులు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా కూరగాయ విత్తనాలను 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆక్వా రంగంలో కూడా రైతులకు చేయూత అందిస్తామని తెలిపారు. చేపల చెరువుల నిర్మాణానికి ప్రభుత్వం భారీ రాయితీలు ప్రకటించిందని, ఒక హెక్టార్ చెరువు నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఇతర వర్గాలకు 40 శాతం సబ్సిడీ ఇస్తామని వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రైతులు అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రవీందర్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ బృందంతో పోలీసులు ఆకస్మికంగా విస్తృత స్థాయి తనిఖీలు

**పసర.ఎస్ ఐ తాజుద్దీన్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్. ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ సూచనలు అనుసరిస్తూ సీ ఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండ్నల కేంద్రం మరియు పస్రా గ్రామంలో పోలీసులు, నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి ఆకస్మికంగా విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఇతర దుకాణాల్లో ప్రత్యేకంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్. ఐ. తాజుద్దీన్ మాట్లాడుతూ, అక్రమ మత్తు పదార్థాల విక్రయం, నిల్వలను అరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించడం కోసం. నార్కోటిక్స్ డాగ్ సహాయంతో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పద పదార్థాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు ఉన్నాయా అనే దానిపై దృష్టి సారించారు. ఎలాంటి అక్రమ పదార్థాలు దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటిస్తూ సహకరించాలని, అనుమానాస్పద విషయాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## కాకతీయ హరిత హోటల్ వద్ద స్వచ్ఛభారత్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

ముఖ్య మంత్రి మరియు టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ఎండీ క్రాంతి సూచనల మేరకు ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హరిత హోటల్ రామప్ప లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. హరిత హోటల్ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తీసేసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో హరిత హోటల్ మేనేజర్ రంజిత్ కుమార్, సూపర్వైజర్ రాకేష్, హరిత హోటల్ స్టాఫ్ నర్సయ్య,రవి ,సంతోష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చ్ 20:** గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై ఆ రా తీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్



ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు.గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్జ్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్ ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నా యని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తు లో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగ దారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధితఅధికారులను ఆదేశించారు.కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వైద్యులు సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 20** సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు ,సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ సమయపాలన పాటించాలని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టోర్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు



అందించాలని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లను కలెక్టర్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయలకు బట్టల పంపిణీ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::.**

మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధి ఉట్ల తోగు గొత్తి కోయలకు శుక్రవారం గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేవరాజు ఏకాం బరం, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, మాట్లాడారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న నిరుపేదలకు ట్రస్టు తరుపున సాయం అందించడం జరిగిందన్నారు. 50 మంది పిల్లలతో పాటు పెద్దవాళ్లకు రగ్గులు, దుప్పట్లు, మహిళలకు చీరలు, టవల్స్ అందించడం జరిగిందన్నారు. ఇక్కడ పరిస్థితులు చూసిన తర్వాత వీరికి మళ్ళీ దోమతెరలతో పాటు సోలార్ లైట్స్ అందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేసే విధంగా త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్య క్రమంలో బూర్గుపేట గ్రామ సర్పంచ్ సేద మల్లక్క సారంగం, నాయకులు భీమ్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిర్ర గణేష్, లెక్చరర్ చిర్ర సురేష్, రత్నం సురేందర్, కేతిరి బిక్షపతి తదితరులున్నారు.

ఏటూర్‌నాగారం వార్త

# శ్రీ హేమాచలుడి హుండీ లెక్కింపు

## 12లక్షలకు పైగా ఆదాయం.



**మంగపేట మార్చి20, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మల్లూరు గ్రామం మంగపేట మండలం స్వామి వారి యొక్క హుండీలను శుక్రవారం రోజున ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో ఆలయ కళ్యాణ మండపంలో హుండీలు విప్పి లెక్కించడం జరిగినది ఇట్టి కార్యక్రమనికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి హుండీల పర్యవేక్షణ అధికారిగా మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు ఇట్టి హుండీల సంఖ్య 9 ఇట్టి హుండీలు మూడు నెలల 15 రోజులకు గాను భక్తులు కానుకల రూపంలో వేసిన రూపాయలు 12లక్షల 59వేల 594 హుండీ ఆదాయం వచ్చినది ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్ మహేష్ పర్యవేక్షణధికారి బి.శ్రీనివాస్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, మంగపేట పోలీస్, మంగపేట రెవెన్యూ వారు మల్లూరు గ్రామపంచాయతీ వారు వివిధ సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా జనగాం రవి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన జనగాం రవిని ఆ గ్రామ దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉగాది పర్వదిన నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని రామాలయంలో గ్రామస్తులంత హాజరై ఉగాది పంచాంగ శ్రవణంలో పాల్గొని పచ్చడి స్వీకరించారు . తర్వాత నల్ల గుంట గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి అధ్యక్షునిగా జనగాం రవి ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిన్ రెడ్డి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శానం రఘు, బొజ్జం జయ, కోశాధికారిగా కాంతాల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాద రమేష్, కార్యదర్శులుగా రామగిరి శ్రీనివాస్, పెంచాల దీపక్, బూస సంతోష్, గౌరవ అధ్యక్షులు గా మందల చిన్న వెంకటరమణారెడ్డి, గౌరవ సలహాదారులుగా 14 మందిని సభ్యులుగా 30 మందిని అన్ని కులాల నుండి తీసుకున్నారు. కమిటీ సభ్యులను కండువాలతో నల్ల గుంట గ్రామానికి చెందిన ఎన్నారై పెంచాల రాజేష్ ఘనంగా సన్మానించారు.అనంతరం నూతన అధ్యక్షుడు జనగాం రవి మాట్లాడుతూ గ్రామస్తులు పెట్టిన బాధ్యతలను మేము ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి ద్వేషాలకు పోకుండా అందరిని కలుపుకొని గ్రామ దేవాలయాల అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# నూతన సాగు పద్ధతులకు వేదికగా రైతు మహోత్సవం

**150కు పైగా ప్రదర్శన స్టాళ్ల ఏర్పాటు**

**ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక అవగాహన**

**శాస్త్రవేత్తలతో రైతులకు నేరుగా చర్చించే అవకాశం**

**నడికుడ నుంచి తరలివెళ్లిన రైతులు**

**నడికుడ,మార్చి20(ప్రభత వార్త):**

హన్మకొండ జిల్లా నడికుడ మండలం నర్మెట్టలో నిర్వహిస్తున్న రైతు మహోత్సవానికి నడికుడ మండలం నుంచి రైతులు ఉత్సాహంగా తరలివెళ్లారు. శుక్రవారం నడికూడ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ప్రత్యేక బస్సు ద్వారా రైతులను కార్యక్రమ స్థలానికి తరలివెళ్లారు. ఈ




సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పోకిరి జయసింగ్ మాట్లాడారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ పూజ ఘనంగా నిర్వహించబడనుందన్నారు. రైతుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహి స్తోందన్నారు. మహోత్సవంలో భాగంగా సుమారు 150 ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయబడి, వివిధ పంటల సాగు పద్ధతులు, ఆధునిక వ్యవ సాయ సాంకేతికతలు, కొత్త ఆవిష్కరణలను రైతులకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించే గోష్ఠి కూడా ఏర్పాటు చేయబడటంతో రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకు నే అవకాశం కల్పించబడిందన్నారు. అలాగే ఆయిల్ పామ్ సాగు, దాని లాభదాయకత, మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించబడుతోందన్నారు. మొత్తంగా ఈ రైతు మహోత్స వం ద్వారా రైతుల్లో నూతన సాగు పద్ధతులపై అవగాహన పెంపొందిం చడంతో పాటు, ఆధునిక సాంకేతికతలను అనుసరించి అధిక దిగుబ డులు సాధించేందుకు మార్గనిర్దేశం చేయడం ప్రధాన లక్ష్యమని ఏవో పేర్కొన్నారు.

## పేద ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ కానుక

**హసన్ పర్తి, మార్చి 20, ప్రభాతవార్త.**



మండలంలోని 65వ డివిజన్ చింతగట్టు గ్రామంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పవిత్ర మాసమైన ముస్లింల యొక్క రంజాన్ పండగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దామర సాగర్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను రంజాన్ కానుక పండుగ సందర్భంగా బహుకరించడం జరిగింది పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ 65వ డివిజన్ అధ్యక్షులు అయ్యాల రామ్ రెడ్డి , చింతగట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మాజీ సర్పంచ్ పాలడుగుల రాజ మల్లమ్మ, సీనియర్ నాయకులు నద్దు నూరి రవీందర్, 65వ డివిజన్ సీనియర్ నాయకులు, హసన్ పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్ల ఉదయ్ కుమార్ రెడ్డి ,ఏరుకొండ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట్ ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలేపాకా అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ నద్దునూరి యువ రాజ్ , గ్రామ ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, వర్ధన్నపేట యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్ , కొప్పుల సంపత్ , పాల్గొన్నారు

## విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

**దామెర ఎస్సై కొంక అశోక్**

**దామెర మార్చి 20, ప్రభాతవార్త**



దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బంది తో దామెర మండల పరిధిలోని లాదెళ్ల గ్రామం, సింగరాజుపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లకు సమీపంలో (100 యార్డ్స్) లోపు ఉన్న కిరాణ షాపులలో సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న నాలుగు షాపుల యజమానులపై నిషేధిత పొగాకు ఉత్పత్తి ఆక్ట్ 2003 ప్రకారం గా కేసులు నమోదు చేసినారు. పబ్లిక్ ప్రదేశాలలో ధూమపానం చేయడం, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, అలాగే విద్యాసంస్థల సమీపంలో (100 గజాల పరిధిలో) పొగాకు ఉత్పత్తులు అమ్మితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సి ఓ టీ పి ఏ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే వెంటనే పోలీసులకి సమాచారం అందించాలని తెలిపారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జూనియర్ లెక్చరర్ల సంఘం

**ప్రభాతవార్త సుబేదారి:**



శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇంటర్ విద్యార్థులకు అల్పాహార పథకం !!మధ్యాహ్న భోజన పథకం వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించుటకు నిధులను కేటాయించిన సందర్భంగా గౌరవ ముఖ్య మంత్రి చిత్ర పటానికి ఇంటర్ వాల్యుయేషన్ క్యాంపు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ (కోఎడ్యుకేషన్), హనుమకొండ నందు పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఈ. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ పథకం వల్ల గ్రామీణ పేద విద్యార్థులకు పోషక ఆహారం లభిస్తుంది అని మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లలో అడ్మిషన్స్, విద్యార్థుల హా జరు శాతం పెరిగి, డ్రాప్ ఔట్స్ తగ్గుతాయని పేర్కొనటం జరిగింది. ఇందులో ప్రిన్సిపల్ అసోసియేషన్ సంఘం జితేందర్ రెడ్డి, ఆర్. శ్రీనివాసరావు, బి. సునీత, డి పుష్పలత, కే.శ్రీదేవి జూనియర్ లెక్చరర్ హనుమకొండ జిల్లా బాధ్యులు. మహిపాల్ రెడ్డి, రేవతి, జ్యోతిర్మయి, కిషన్ మోహన్, వేణు, సంధ్యారాణి, అధ్యాపకులు శోభ, కె.ఎం. సరిత, రాజేంద్రప్రసాద్, ఎస్. రాజ్ కుమార్, వెంకట్, రాజేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ ను కలిసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



శుక్ర వారం హైదరాబాద్ న్యూ ఎం.ఎల్. ఏ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ మహిళా అధ్యక్షురాలుగా మహిళల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు.




## ధర్మసాగర్‌లో రంజాన్ తోఫా పంపిణీ

**ధర్మసాగర్, మార్చి 20 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని మసీదులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా గ్రామ పాలన అధికారి లోకనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు గ్రామ పాలనాధికారి మాట్లాడుతూ రంజాన్ మాసం దానం, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేసి పేదలను ఆదుకోవాలని సూచించారు. రంజాన్ పండుగ ఆధ్యాత్మికతతో పాటు మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ సర్పంచ్ గ్రామ పాలనాధికారి రంజాన్ తోఫా అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**హసన్ పర్తి, మార్చి 20, ప్రభాతవార్త.**

ముస్లిం సోదరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందులోని భాగంగానే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా ను అందజేస్తుందని హసన్ పర్తి గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్ అన్నారు. శనివారం హసన్ పర్తి 66వ డివిజన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈద్ ముబారక్ రంజాన్ తోఫా ముస్లిం సోదరులకు సోదరీమణులకు అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా విస్మసించారని వివరించారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మైనార్టీల పక్షపాతి అని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నంత విద్యను అభ్యసించి ఉద్యోగ రంగాలలో రాణిస్తున్నారని గుర్తు చేశారు రంజాన్ మాసం పవిత్రత, త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషిలో నియంత్రణ, పరస్పర గౌరవం మరియు సోదరభావం పెరుగుతాయని తెలిపారు సమాజంలో అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. సంబ్బడ వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు . ఈ కార్యక్రమంలో వింజమూరి వెంకటేశ్వర్లు జన్ను రవీందర్. ఆరెల్లి వెంకటస్వామి. పుల్ల రవీందర్. పెద్దమ్మ నరసింహ రాములు. మేకల ఆనంద్. గొర్రె కిరణ్ కుమార్ ,పోతరాజు ప్రభాకర్. తాళ్ల మధు. గరిగే రాజు. బిగుళ్ల సురేష్. ఆసిఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మైనారిటీ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ మార్చి 20 ప్రభాతవార్త**



నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యక్రమంలో నగరంలోని ప్రధాన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే చివరి దశలో ఉన్న పనులను కూడా వేగంగా పూర్తి చేసి రాబోయే రోజుల్లో ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పవిత్ర రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని నగర పరిధిలోని ఈద్గాల్లో ప్రార్థనలు నిర్వహించే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శానిటేషన్, షామియానాలు, మైక్ సెట్లు, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎస్.ఈ శ్రీనివాసరావు, ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్‌కుమార్, సారంగం, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు

## నిరాశపరిచిన బడ్జెట్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 20 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ పూర్తిస్థాయి బడ్జెట్ కూడా నిరాశ జనకంగానే ఉందని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధానమైన ఆరు గ్యారెంటీలకి నిధులు పెంచకపోగా ఈ బడ్జెట్‌లో గ్యారెంటీలకి దరిదాపు 6వేల కోట్ల రూపాయల మేరకు నిధులు తగ్గించటం వలన ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే అవకాశాలు కనిపించటం లేదన్నారు. వ్యవసాయరంగానికి నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించడమే కాదు విద్య,ఆరోగ్యరంగాలకి సంతృప్తి కరస్థాయిలో బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా లాంటి కొత్త పథకాన్ని ప్రకటించినా ఆపథకం అమలుకి సంబంధించిన నిధుల ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని డిగ్రీ కాలేజీలకి కూడా అమలు చేస్తేబాగుండేదని, పెన్షన్ల పెంపు, మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకి రూ.2500ల ప్రస్తావన లేకపోవటం బడ్జెట్ నిరాశ జనకంగానే ఉన్నదన్నారు.

## బడ్జెట్ లో కాకతీయ యూనివర్సిటీకి మొండిచేయి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 20 ప్రభాతవార్త :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీశాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొండిచేయి చూపిందిని బడ్జెట్ కాపీలను తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు కేవలం 8.22శాతం నిధులను కేటాయించిందని, అదేవిధంగా కేవలం ఉస్మానియా యూనివర్సిటీ వీరన్నరి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ కి మాత్రమే నిధులను కేటాయించడం బానే ఉంది కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి మిగతా యూనివర్సిటీలకి ఎందుకు ప్రత్యేక నిధులను కేటాయించలేదని మండిపడ్డారు. అలాగే యూనివర్సిటీలలో రిక్రూట్‌మెంట్‌పై ప్రస్తావన లేదని, జాబ్ క్యాలెండర్ ఊసే లేదని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదలపై ప్రకటన లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు క్రాంతి, రజనీకాంత్, ప్రణయ్, రాజు, ప్రశాంత్, కిషోర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గనిలో ప్రమాదం

**ఒకరికి తీవ్ర గాయాలు**

**వరుసగా జరుగుతున్న గని ప్రమాదాలు**

**పట్టించుకోని గుత్తేదారు**

**భూపాలపల్లి, మార్చి 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసీపీ 2 లో శుక్రవారం జరిగిన గని ప్రమాదంలో ఓ ప్రైవేటు కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. కేటీకే ఓసిపి2లో మట్టి తవ్వకం పనులు చేపడుతున్న క్రమంలో ఎస్ వి ఈ సి సంస్థలో పనిచేస్తున్న ఓ కాంట్రాక్టు కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం గాయపడ్డ కాంట్రాక్టు కార్మికుని భూపాలపల్లి పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించిన అనంతరం, సదరు ప్రైవేట్ సంస్థకు చెందిన క్యాంపు కార్యాలయం కు తరలించినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా మట్టి తవ్వకం పనుల కోసం కాంట్రాక్టు పొందిన గుత్తేదారు నిబంధనలు విరుద్ధంగా కాంట్రాక్టు కార్మికులతో పనులు చేస్తున్న క్రమంలో ఇప్పటికే పలువురు కార్మికులు గాయపడటంతో పాటు గత కొద్ది రోజుల క్రితం సూపర్వైజర్ సైతం మృత్యువాత పడ్డారు. మట్టి తవ్వకంతో పాటు బొగ్గు వెలికి తీసే పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ మైనింగ్ శాఖ నిబంధన ప్రకారం ఉద్యోగులను నియమించుకొని పర్యవేక్షి ంచాల్సింది ఉండగా అందుకు విరుద్ధంగా పనులు జరిపించడం ప్రమాదాలకు దారితీస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం సింగరేణి అధికారులకు సైతం తెలిసినప్పటికీ సదరు కాంట్రాక్టర్ ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి నిబంధనలను పాటించకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివిధ కార్మిక సంఘాల నాయకులు సైతం ఆరోపిస్తున్నారు.

## ప్రపంచ పిచ్చుకల దినోత్సవ వేడుక

**నడికుడ,మార్చి 20 (ప్రభత వార్త)**

ముస్త్యాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో పక్షుల పట్ల ప్రేమ, బాధ్యతను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పిచ్చుకల జీవన విధానం, వాటి ప్రాధాన్యతను,సంరక్షణను ప్రతిబింబించేలా అందమైన చిత్రాలను గీశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటంలో పిచ్చుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆధునిక జీవనశైలి కారణంగా పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్నందున, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. ఎండాకాలంలో పక్షులకు తాగునీరు, ఆహారం అందించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ,"పిరికెడు గింజలు – గ్లాసెడు నీళ్లు" అనే చిన్న చర్యతో పిచ్చుకల ప్రాణాలను కాపాడవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని , సత్యపాల్ పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన బ్రెజిల్ దేశస్థుడు

**గణపురం(భూపాలపల్లి), మార్చి 20, ప్రభాతవార్త**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బ్రెజిల్ దేశానికి చెందిన ఇంగో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఇంగో అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

వరంగల్ వార్త

## టి జి ఎస్ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 202627 సం: 4 వ తరగతికి ఎంపిక

**గీసుగొండ ప్రభాతవార్త.**



జడ్పీహెచ్ఎస్ గీసుగొండ క్రీడా ప్రాంగణంలో 2026 27 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో4వ తరగతి ప్రవేశం కొరకు 20326 రోజున గీసుగొండ మండల విద్యాధికారి ఎస్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికలో ఆంగోత్. జశ్విత ,బాదావత్. సుహాని ,బంగారు. వర్షశ్రీ ఎంపిక అయినారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఫిజికల్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ ఎం .కృష్ణ (పిఈటి )ఎన్ .రాజు ఫిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## కొమ్మాలలో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరం నిర్వహణ

**గీసుగొండ ప్రభాత వార్త.**



గీసుగొండ మండలం లోని కొమ్మాల గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పశు వైద్య అధికారి మాట్లాడుతూ గ్రామం లో ఉన్న అన్ని పశువుల కు టీకా లు చేస్తున్నామని ,అలాగే చెవికి ట్యాగ్ వేసి పశుదన్ పోర్టల్ లో ఆన్లైన్ చేస్తున్నామని తెలిపారు. భాగంగా 161 పశువుల కు టీకా లు ఇచ్చామని కొమ్మాపశు వైద్య అధికారి డా: గైని శ్రీనివాస్ తెలిపారు.ఈ శిబిరంనకు సిబ్బంది చిరంజీవి, సుమన్ జిత్ర,, చందు, జితేందర్ ,గోపాలమిత్రలు ఇస్మాయిల్, రమేష్ ,రైతు సోదరులు హాజరైనారు .

## నల్లబెల్లిలో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

**వర్ధన్నపేట/మార్చి 20 ప్రభాత వా్త**



నల్లబెల్లి గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మహిళలకు ప్రభుత్వం అందించిన ఈద్ ముబారక్ తోఫా కిట్లను గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మికతకు ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ఆమె పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు మహమ్మద్ జమీలబి, మైనార్టీ సంఘం అధ్యక్షులు మహమ్మద్ జాఫర్ మియా, రఫిక్, పాషా తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఈ-ఆఫీస్ వ్యవస్థకు కలెక్టర్ శ్రీకారం

**- పేపర్‌లెస్ పరిపాలనకు తొలి అడుగు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ-ఆఫీస్ నిర్వహణ ద్వారా ఫైళ్ల పరిష్కారం పారదర్శకంగా, వేగవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిపాలనను ఆధునికీకరించి పనితీరులో జవాబుదారీతనాన్ని పెంచేవిధంగా ఈ-ఆఫీస్ నిర్వహణకు శ్రీకారం చుట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కార్యాలయాల్లో పేపర్ వినియోగాన్ని తగ్గిస్తూ ఫైళ్లను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈఆఫీస్ అమలు ద్వారా ఫైళ్ల ప్రాసెసింగ్ వేగవంతమవుతుందని, నిర్ణయాలు త్వరితగతిన తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతిశాఖలో ఈ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించి, ప్రజలకు సేవలు మరింత మెరుగ్గా అందించాలని ఆదేశించారు. అలాగే అధికారులు, సిబ్బంది ఈ-ఆఫీస్ వ్యవస్థపై పూర్తిఅవగాహన కలిగి ఉండాలని, అవసరమైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. ఫైళ్ల నిల్వ, ట్రాకింగ్ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాల దిశగా కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**జనగామ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :**
విద్యార్థులు చదువులో రాజీపడొద్దని, ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాలలో కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. అలాగే తరగతి గదులు, కంప్యూటర్‌విద్య, విద్యార్థుల హాజరువంటి అంశాలను పర్యవేక్షించి, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధన విధానం, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ వంటి విషయాల్లో విద్యార్థుల ప్రగతిని పరీక్షించి, 9వ తరగతి విద్యార్థులకు గణితంలోని పలుఅంశాలపై సులభమైన పద్ధతి ద్వారా కలెక్టర్ విద్యార్థులకు బోధించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా వార్షిక పరీక్షల దృష్ట్యా రివిజన్ తరగతులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా పాఠశాలలో పరిశుభ్రత, తాగునీటి వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో నాణ్యత పెంచాలని, ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు గణితంలో మౌలిక అంశాలు పట్ల స్పష్టత కల్పించాలని, అలాగే పాఠశాలలో ఎన్‌సీసీ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
క్షయవ్యాధి నివారణపైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ఈనెల 24న ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి అధికారులతో శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్షయవ్యాధి నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మొదటగా అధిక జనాభాగల ప్రాంతంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి ఎన్ఎఎటి, మైక్రోస్కోపీ, ఎక్స్ రే ద్వారా నిర్ధారణకు పంపాలని అధికారులకు సూచించారు. డయాబెటిస్, పోషకాహార లోపం, వృద్ధులు ఇతర సహవ్యాధులు ఉన్నవారిని ప్రాధాన్యంగా స్క్రీనింగ్ చేయాలని, అన్ని కేసులను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంచి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని గుర్తించిన టీబీ రోగులకు తక్షణ చికిత్స అందించాలన్నారు. అలాగే టీబీ నివారణకు ముందస్తు గుర్తింపు, వ్యక్తిగత పరిశుభ్రత, బీసీజీ టీకా టీబీ లక్షణాలపై (దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు) ప్రజల్లో అవగాహన పెంపు చేయాలని సూచించారు. జిల్లాలో అధిక ప్రమాదం ఉన్న 44 గ్రామాలు గుర్తించడం జరిగిందని, ఆ గ్రామాల్లో సమగ్ర స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ ఎక్స్‌రే, స్పుటమ్ పరీక్షలు, హిమోగ్లోబిన్ (హెచ్‌బి) పరీక్షలు చేయనున్నట్లు ఎన్‌టీఈపీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం కేంద్రప్రభుత్వ టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి కె.మల్లిఖార్జునరావు, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ రాజలింగం, జిల్లా ఆసుపత్రుల కో-ఆర్డినేటర్ నరేంద్రశర్మ, ప్రోగ్రాం అధికారులు, ఐఎంఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షాకేంద్రాల్లో కట్టుదిట్టమైన నిబంధనలు అమలుచేయాలి

**_ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**జనగామ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :**
పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన నిబంధనలను అమలుచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టంచేశారు. జిల్లాలో జరుగుతోన్న వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా డిపార్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్స్ (సీఎస్)లకు పలు కీలకసూచనలు జారీచేశారు. ఈసందర్భంగా డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ కీలక ఆదేశాలు జారీచేశారు. పరీక్షా కేంద్ర ప్రాంగణంలోకి మొబైల్‌ఫోన్లు ఎవరికి అనుమతించకూడదని, వాహనాలు కూడా అనుమతించబడవని, క్లినికల్ స్టాఫ్ పరీక్ష పూర్తయ్యేవరకు కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదన్నారు. పరీక్ష ప్రారంభానికి ముందు సీఎస్‌లు స్వయంగా కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా ముందుగానే నిర్ధారించాలని, పోలీస్ సిబ్బందికి కూడా పరీక్ష కేంద్రం లోపలికి మొబైల్‌ఫోన్లు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రం లోపలికి హ్యాండ్‌బ్యాగ్‌లకు కూడా అనుమతి లేదని, పరీక్ష రాయని ఇతర గదులను తప్పనిసరిగా లాక్‌చేయాలన్నారు. పేపర్ లీకేజీ వంటి ఘటనలు జరగకుండా సీఎస్‌లు పూర్తిగా బాధ్యత వహించాలని, ఒక్క బెంచ్‌పై ఒక్కవిద్యార్థి మాత్రమే కూర్చునేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఏసీజీఈ రవికుమార్, డీసీఈబీ రామరాజు, ఏపీఓ శ్రీధర్, పాల్గొన్నారు.

## జనగామ వార్త



# ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్



**జనగామ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త :**
జనగామ మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ హాస్టళ్లను జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని పసరమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ఎస్టీ హాస్టల్ (బాయ్స్)ని ఆకస్మికంగా సందర్శించి కిచెన్, స్టాక్ రిజిష్టర్లు (రైస్, పప్పుదినుసులు, ఇతర వంటసరుకులు), అటెండెన్స్ రిజిష్టర్‌లను పరిశీలించి ప్రిన్సిపాల్, వార్డెన్‌లకు భోజన తయారీ, హాస్టల్ నిర్వహణ మీద పలు సూచనలు జారీచేశారు. అదేవిధంగా పెంబర్తి గ్రామంలోని ఎంజెబీపీ రెసిడెన్షియల్‌స్కూల్, కాలేజీ(బాలికల), ఎంజేపీబీసీడబ్ల్యుఐ డిగ్రీ కాలేజీలను ఆకస్మికంగా అదనపుకలెక్టర్ బెన్‌షాలోమ్ సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విద్యకు సరిపోని కేటాయింపులు..

**జనగామ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :**



ఎన్నికలముందు ఇచ్చిన విద్యారంగానికి 15శాతం నిధులహామీలు అమలు చేయకుండా విద్యారంగానికి అరకొర పెంపువల్ల ప్రయోజనం లేదని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్ అభిప్రాయం వ్యక్తంచేశారు. 2026-27ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే అన్నారు. ఇది మొత్తం బడ్జెట్లో 8.2శాతం అని తెలిపారు. గతసంవత్సరం కంటే రూ.3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనపథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోవచ్చునన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదన్నారు. గత సంవత్సరం 7.58శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22శాతం కేటాయించారన్నారు. విద్యకు 15శాతం కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సమీక్షించి కనీసం 15శాతం కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ తరుపున డిమాండ్ చేస్తుందన్నారు.

**- పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం విచారకరం..:**
తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్ లో మాట మాత్రంగానైనా ప్రస్తావించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందని, ఇప్పటికే పిఆర్సీ అమలు 33నెలలు ఆలస్యమైందని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని 27 నెలలు గడుస్తున్నా నిలబెట్టుకోకపోవడం విచారకరం అన్నారు. పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లులు, 2024మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గురించి ప్రస్తావనే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ, పెండింగ్ బిల్లులు, బకాయిల గురించి కూడా స్పష్టత ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.

# నర్సంపేట వార్త

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట,మార్చి 20,ప్రభాతవార్త**

నర్సంపేట మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ మరియు నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ



పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు. క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలిలో వైభవంగా ప్రీ రంజాన్ వేడుకలు

**నర్సంపేట,మార్చి 20,ప్రభాతవార్త**

ముస్లిం ప్రజలు అందరూ ఎంతో వైభవంగా నిర్వహించుకునే పండుగ రంజాన్ దానిని పురస్కరించుకొని శుక్రవారం గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం ప్రత్యేకత అందుకే ప్రపంచ దేశాలలో ఎక్కడ లేని విధంగా రకరకాల మతాలవారు భాషల వారు ఇక్కడ ఒకటిగా జీవిస్తారు అందరూ అన్ని పండుగలను ఆదరించి గౌరవించి జరుపుకుంటారు. అందులో భాగంగా గీతాంజలి ముస్లిం విద్యార్థులు మరియు అధ్యాపకులకు తోటి



వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మన దేశం వైపు గర్వంగా చూడడానికి కారణం భారతీయ ప్రజలందరూ కలిసికట్టుగా ఉండడమే అని అందుకు నిదర్శనం పాఠశాలలని చిన్నతనం నుండే విద్యార్థులకు పరమత సహనాన్ని అలవర్చే బాధ్యత అధ్యాపక బృందానికి అని తెలియజేశారు. అలా ఇతర మతాలను వారి పండుగలను ఆచారాలను గౌరవించినప్పుడు వారు కూడా ఇతర మతాల పట్ల ప్రేమానురాగాలతో వ్యవహరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొని ఒకరికొకరు ఖర్జూరా, మిఠాయిలు తినిపించుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# విజ్డమ్ హై స్కూల్ మెడికో విద్యార్థులకు ఘన సన్మానం

**నర్సంపేట,మార్చి 20,ప్రభాతవార్త**

2022-2023 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు 2025 నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. శరద్రుతి ఉత్తమ ర్యాంకును సాధించి కాకతీయ మెడికల్ కాలేజీ వరంగల్, ముత్తినేని అంకిత ఆదిలాబాద్‌లోని రిమ్స్ కాలేజీలో ప్రవేశాలు పొందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణను కలిగి తల్లిదండ్రుల పట్ల అభిమానం, ఉపాధ్యాయుల పట్ల గౌరవం తో విద్యను అర్జించినప్పుడే అనుకున్న ఫలితాలు సాధిస్తారని, దీనికి నిదర్శనమే మా ఈ విద్యార్థుల ఫలితాలని తెలుపుతూ ఎంబిబిఎస్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. చాలినంత సన్నాహం పైనే విజయం ఆధారపడి ఉంటుందని అది లేనట్లయితే అపజయం తథ్యమని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో తమ కన్న



తల్లిదండ్రుల, గురువుల మాటలు వింటూ తమ ప్రతిభను సానబెట్టుకుంటూ, క్రమక్రమంగా అభివృద్ధి చెందాలని తద్వారా తాము కోరుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మెడికో విద్యార్థిని శరద్రుతి మాట్లాడుతూ నర్సరీ నుండి 10వ తరగతి వరకు తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తనకోసం అనునిత్యం పాటుపడిన తల్లిదండ్రులకు, వెన్నంటి ఉండి ప్రోత్సహించిన గురువులకు సదా ఋణపడి ఉంటానని, వైద్య వృత్తిలో రాణించి పేదవారికి సేవ చేస్తానని తెలియజేశారు. మరో మెడికో అంకిత మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఫలితాలు వాటంతటవే వస్తాయని, విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు, టీవీలకు దూరమై పుస్తకాల వైపు మన మనసును కేంద్రీకరించినప్పుడే అనుకున్న గమ్యం సాధిస్తారని, తన విజయ రహస్యం ఇదేనని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ, సక్రమ మార్గంలో పయనిస్తూ తమ కన్న తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, తమ పిల్లల ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఇన్చార్జి హారిక, మెడికో విద్యార్థినిలు శరద్రుతి, హారిక, అంకిత, తల్లిదండ్రులు భీమ్ సింగ్, సోమేశ్వర్, ఉపాధ్యాయులు వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, కుమార్, రఘుపతి రెడ్డి, ఎల్ రవీందర్, బి రవీందర్, సుమన్, మధు, మంజుల, శ్రీలత, ఆదిత్యలు పాల్గొన్నారు.

## జల్లిలో రంజాన్ కానుకల పంపిణీ

**చెన్నారావుపేట,మార్చి 20,ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో నిరుపేద ముస్లిం మహిళలకు ఈద్ క తోఫా కిట్ల (రంజాన్ కానుకలు )పంపిణీ చేశారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చినటువంటి కానుకలను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ముస్లింలు సైతం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ తోఫా కిట్లను అందిస్తున్నామన్నారు. మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలోముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్



రఫీ, యాకుబ్ పాషా, యాకుబ్ పాషా, కుల పెద్దలు, నిరుపేద లబ్ధిదారులు, జరుపుల ప్రవీణ్, వల్లాజి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాణు నాయక్ 77వ వర్ధంతి



**నర్సంపేట,మార్చి 20,ప్రభాతవార్త**

నర్సంపేట బస్టాండ్ ఎదురుగా ఘనంగా జాటోత్ రాణు నాయక్ 77 వ వర్ధంతి వేడుకలు కౌన్సిలర్ భూక్యా మాత్ర రాథోడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, దేశముఖులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు రాణు నాయక్ అని ఆయన అన్నారు. గోర్ బంజారా ప్రజలు వారి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బోడ కిషన్ నాయక్, గోర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ధరావత్ కిషన్ నాయక్, గోర్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బోడ బాబు నాయక్, గోర్ సేన జిల్లా మీడియా వింగ్ ఇంచార్జ్ భూక్య వెంకన్న నాయక్, గోర్ సేన డివిజన్ కార్యదర్శి రమేష్ నాయక్, నెక్కొండ మండల గోర్ సేన అధ్యక్షులు మురళి నాయక్ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండి చేయి

**నర్సంపేట,మార్చి 20,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధుల కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు, అంగన్‌వాడీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 18వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పిలకు 10000 రూపాయల చొప్పున మున్సిపల్ కార్మికుల కు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఒకపక్క కార్మికులు తమ వేతనాల కోసం సమ్మెలో జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా పంచ రంగుల జెండా వేడుకలు

**చెన్నారావుపేట,మార్చి 20,ప్రభాతవార్త**



చెన్నారావుపేటలో గురువారం రాత్రి పంచరంగుల జెండా వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాసమల్ల సతీష్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న పంచరంగుల జెండా కార్యక్రమం అలాగే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిమను గ్రామంలో వాడవాడల ఊరేగించి విశ్వబ్రాహ్మణ సంఘం భవనం వద్ద పంచరంగుల జెండాను ఆవిష్కరించారు. అలాగే విశ్వబ్రాహ్మణులంతా నృత్యాలు చప్పులతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వకర్మ కులస్తులంతా ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వజ్జంతి రంజిత్, కోశాధికారి మడప రాజు, ప్రచార కార్యదర్శి వజ్జంతి రమేష్, సభ్యులు శంకర్, సదానందం, రమేష్, నరసింహాచారి, వెంకన్న, సాంబయ్య, గంగయ్య, తిర పతి, జితేందర్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

మొగుళ్లపల్లి, మార్చి20, ప్రభాత వార్త: 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ వెంటనే వాటిని అమలు చేయాలని బిజెపినియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం కోసంపోతే మధ్యాహ్నం వరకు కూడా తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో, ఆర్.ఐ. సీనియర్ అసిస్టెంట్ కార్యాలయంలో ఎవరు అందుబాటులో లేకపోగా కనీసం అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి కూడా వినతిపత్రం ఇస్తామంటే ఎవరు స్పందించకపోక ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తహసిల్దార్ కు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు అన్నారు. అట్టి



నిరక్ష్యంగా విధుల పట్ల వ్యవహరించినటువంటి తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసింది ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు ఈ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని కేవలం కల్లబొల్లి మాటలతో నమ్మించిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చినట్లయితే వెంటనే గద్దె దిగాలన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీని అందరికి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మహాలక్ష్మి పథకం నెలకు 2500 ఆర్థిక సాయం అందజేయాలని, రైతుబంధు పథకం ఎన్నికల ముందు ఎకరాకు 15000 చొప్పున ఇస్తానని చెప్పి వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు మూడుసార్లు ఎగ్గొట్టి ఇప్పటివరకు కూడా వంట చివరి దశకు వచ్చినా కూడా యాసింగి రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమకాక పోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే రైతులందరికీ రైతు భరోసా జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య పోతుగల్ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి. దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజు, మండల ప్రధాన కార్యదర్శి అధికారంతపు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్లు బత్తిని శ్రీధర్, రవి, గుర్రం రమేష్, జిల్లా నాయకులు పులి వెంకట్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లారెడ్డి సమోజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ రిఫరీగా కాటారం కోచ్ మూల వెంకటేష్ ఎంపిక

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హ్యాండ్‌బాల్ అకాడమీ కోచ్ మూల వెంకటేష్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్ర వేదికగా ఈనెల 23 నుండి 27 వరకు జరగనున్న 54వ సీనియర్ మెన్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు రిఫరీగా ఆయన ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం తరపున ఈ ప్రతిష్టాత్మక పోటీలకు రిఫరీగా వెంకటేష్‌ను ఎంపిక చేసినట్లు తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు రిఫరీగా ఎంపికైన మూల వెంకటేష్‌ను కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాద మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెంకటేష్ కష్టానికి తగిన గుర్తింపు లభించిందని, ఆయన ఎంపిక అకాడమీకి, జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ వేదికపై రిఫరీగా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు ను అందజేసిన ఎస్సై

టేకుమట్ల మార్చి 20 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన. ఉల్లి శ్రీను కుటుంబ సభ్యులకు శుక్రవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కును అందజేసిన టేకుమట్ల ఎస్సై అమూల్య. వివరాల్లోకి వెళితే వెలిశాల గ్రామానికి చెందిన బుల్లి శ్రీను లైఫ్ ఇన్సూరెన్స్ కాల్వ శ్రీరాంపూర్ బ్రాంచ్ లో ఉల్లి శ్రీను పేరు మీద రూపాయలు 25073. ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడం జరిగినది. ప్రీమియం చెల్లించిన రెండు నెలలకే ఉల్లి శీను మరణించడం జరిగింది. కాగా వారి కుటుంబ సభ్యులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కాల్వ శ్రీరాంపూర్ బ్రాంచ్ వారు. వారి కుటుంబ సభ్యులకు రూపాయల 391660 రూపాయల చెక్కును టేకుమట్ల ఎస్సై అమూల్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిజిఎం సతీష్ మాట్లాడుతూ. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో భీమా పొందిన వారు ఒకవేళ మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హరం వెంకటరాజం, బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్, ఎగ్జిక్యూటివ్ పూదారి శివప్రసాద్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, వెలిశాల గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి, ఉప సర్పంచ్ ఎండి అఫ్జల్, డివో సుమతి, బేతు రాజు, రజిత, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

రేగొండ మార్చి 20 ప్రభాతవార్త :



మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంగర శంకర్ (32) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఈ తరుణంలో మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 16న భార్యాభర్తల మధ్య గొడవ జరగగా 17న కూలి పనికి వెళ్తానని చెప్పి పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడిపోయాడు. గుర్తించిన గ్రామస్తులు సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారు పరకాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. శనివారం పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## అనుమతి పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రేగొండ మార్చి 20 ప్రభాతవార్త :



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే టేకుమట్ల మండలానికి చెందిన ట్రాక్టర్ యజమాని శ్రీకాంత్ సూచనల మేరకు డ్రైవర్ వినయ్ ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమయంలో పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 23న టేకుమట్లలో విద్యుత్తు వినియోగదారులు పరిష్కార వేదిక

### ఏ డి ఈ సుందర్ కుమార్

చిట్యాల, మార్చి 20 ప్రభాతవార్త :



చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను టేకుమట్ల మండలంలో నిర్వహించడం జరుగుతుందని ఏడిఈ సుందర్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదిక వరంగల్ వారి ఆదేశాల మేరకు ఈనెల 23 న టేకుమట్ల మండలంలోని రైతు వేదిక ఆవరణలో విద్యుత్ సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏడిఈ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్యాస్పై సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ సమాచారాన్ని నమ్మవద్దు

మొగుళ్లపల్లి, మార్చి20, ప్రభాత వార్త:

తెలంగాణాలో గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు తహసీల్దార్ సునిత, ఎస్ఐ ముప్పు సురేష్, మండల కేంద్రంలోని స్వయంప్రభ భారత్ గ్యాస్ ఏజెన్సీ ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని స్టాక్, రిజిస్టర్, పంపిణీ స్లిప్లు మరియు గోదాంను పరిశీలించారు. గ్యాస్ పంపిణీకి సంబంధించిన పలు సూచనలను భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఇచ్చారు .అనంతరం తహసీల్దార్ సునిత మాట్లాడుతూ మండలంలోని గ్యాస్ వినియోగదారులు అధైర్య పడొద్దన్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వెంటనే సిలిండర్ డెలివర్ అవుతుందన్నారు. కొందరు సోషల్ మీడియాలో గ్యాస్ కొరతను సృష్టిస్తూ, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ మెసేజీలను ప్రజలు నమ్మవద్దన్నారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. ఆర్ శివరామకృష్ణ. రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త



కేంబ్రిడ్జ్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని గుగులోతు సమన్విత ప్రతిష్టాత్మకమైన నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించి ఘనవిజయం సాధించింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం కోసం జరిగిన ఈ పోటీ పరీక్షలో సమన్విత తన ప్రతిభను చాటుకుని ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం శుక్రవారం ప్రకటనలో తెలిపింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే ఇలాంటి జాతీయ స్థాయి ఫలితాలను సాధించవచ్చని వారు కొనియాడారు. సమన్వితను మరియు ఆమె తల్లిదండ్రులను పాఠశాల ఆవరణలో ఘనంగా అభినందించి, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారి సమన్విత సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థిని సన్మానించిన నేరెళ్ల ఓం నారాయణ గౌడ్

టేకుమట్ల మార్చి 20 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి ఎంపీపీ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి చెరుకు వేద వ్యాస్ ను. వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల ఓం నారాయణ గౌడ్ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఓం నారాయణ గౌడ్ మాట్లాడుతూ. మా గ్రామ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి చెరుకు వేద వ్యాస్ స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు స్వామి, రమేష్, అర్చన పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**ప్రతి గ్రామం లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలి**

చిన్నగూడూర్ ప్రభాత వార్త, మార్చి 20:



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ శుక్రవారం చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయం లోపలి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఎస్సై ప్రవీణ్ సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి జోక్యం ఉండకూడదని, ఆదేశించారు. అలాగే స్థానిక సర్పంచ్ ల సహకారం తో గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కు సర్పంచ్‌లు పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్ వాడకం పై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, జిల్లాలో నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ఎస్పీ తెలిపారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవనభీమా పథకంపై హర్షం

గార్ల మార్చి 20 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు బడ్జెట్ లో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా పథకంపై గిశిదిది సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ గుడిచుట్టు నవీన్యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమన్నారు. అకాల మరణం వంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే విధంగా ఇంట్లో పెద్ద చనిపోతే ఈ పథకం ద్వారా రూ.5 లక్షల భీమా రక్షణ ఆ కుటుంబానికి కల్పించడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ పథకం అమలు ద్వారా సమాజంలో ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, పేద కుటుంబాలకు ఇది ఒక భరోసా కలిగించే కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా సుమారు ఒక కోటి పదిహేను లక్షల కుటుంబాలకు న్యాయం చేయడం ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్య రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

గార్ల మార్చి 20 ప్రభాతవార్త

విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యా వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15!! నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22!! మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ లలో రాష్ట్ర ప్రభుత్వ కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు కేటాయించడం తగదన్నారు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. సంక్షేమ వసతి గృహాలు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదుఅన్నారు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30!!అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

**డిఎంఎచ్ఓ కీ వినతి పత్రం అందజేసిన సర్పంచ్.**

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 20.



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతి పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యల గురించి శుక్రవారం జిల్లా వైద్య అధికారి రవి రాథోడ్ ని కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గంధంపల్లి ఆసుపత్రిలోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగం గా ఉందని ప్లాంట్ ఉపయోగంలోకి తీసుకురావాలని, ఈ ప్రాంత ప్రజలతో పాటు ఒరిస్సా కార్మికులు కూడా అధికంగా ఉండటం వలన ఆసుపత్రిలో మందుల కొరత ఉందని, అధికమొత్తంలో ఆసుపత్రికి మందులు పంపిణీ చేయాలన్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని పెంచాలని, మీటింగ్ హాల్ కూడా నిర్మించాలని డిఎంఎచ్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన డిఎంఎచ్ఓ త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

# గార్ల మండల కేంద్రంలో మెడిప్లస్ స్టోర్ ప్రారంభం

గార్ల మార్చి 20 ప్రభాతవార్త:



మెడిప్లస్ వారి ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఏర్పాటు చేసిన మేడి ప్లస్ స్టోర్ ను శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భానోత్ పార్వతి హథిరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విశ్వ సమాజం వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల గారు కంప్యూటర్ స్విచ్ ఆన్ చేసి డిజిటల్ అమ్మకాలను ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన మెడిసిన్ ఈ స్టోర్లో అందుబాటు లో రావడం వలన నాణ్యమైన మందులు అందుబాటు ధరలలో ప్రజలందరికీ లభించును, కావున మండల ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకుని లాభపడగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాసంఘాల నేతలు గంగావత్ లక్ష్మణ్ నాయక్ కందునూరి శ్రీనివాస్ కట్టబోయిన శ్రీనివాస్ జడ సత్యనారాయణ పానుగంటి రాధాకృష్ణ , వెంకట్ లాల్ , రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొని మేడిప్లస్ స్టోర్ అమ్మకాలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మెడ్ ప్లస్ స్టోర్ స్థానిక నిర్వాహకులు భానోత్ చాంప్ల నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు

# జగ్గుతండ పంచాయతీలో కోతుల బెడద తగ్గించేందుకు బోను ఏర్పాటు

బయ్యారం, ప్రభాతవార్త, మార్చి 20.



బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలో కోతుల సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం కోతుల నివారణ కోసం సర్పంచ్ జయంతి వెంకట కృష్ణ, ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, పాలకవర్గం ఆధ్వర్యంలో కోతుల బోను చేపించి దాని పనితీరును పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మట్లాడుతూ కోతులను పట్టి వాటిని సురక్షి తంగా అడవి ప్రాంతంలో తరలించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం జగ్గుతండ గ్రామ అభివృద్ధిలో భాగంగా 5వ వార్డులో ఇటీవల మంజూరు అయిన నూతన డ్రైనేజి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టం సావిత్రి, కంద్రాతి యాకేష్, గుగులోత్ రూపేష్, ఈసం పావని, బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు, ధర్మాసోత్ కవిత, జగ్గుతండా గ్రామ పెద్దలు, ప్రజలు, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

# రాములోరి కల్యాణ పనులకు శ్రీకారం

బయ్యారం, ప్రభాతవార్త, మార్చి 20.



బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ సీతరామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో లోక కల్యాణర్థం నిర్వహించే రాములవారి కళ్యాణ లగ్నపత్రిక ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు రాసీ ఆలయ కమిటీ వారికీ, భక్తులకు వినిపించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా రాములోరి కళ్యాణానికి పసుపు కొట్టి తలంబ్రాలు సిద్ధం చేసిన మహిళా భక్తులు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వామి వారి పెళ్లి పనులు సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. పసుపు దంచి పెళ్లి తలంబ్రాలు కలిపే ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆనందసమయంలో మహిళా భక్తులు రంగులు పూసుకొని వసంతోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని తలంబ్రాలు కలిపే వేడుకను భక్తుల సమక్షంలో ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. దీంతో సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణం మొత్తం కళ్యాణ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పర్యవేక్షించిన సర్పంచ్

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 20.



బయ్యారం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సొలం బాలకృష్ణ పర్యవేక్షణలో పారిశుద్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు. నారాయణపురం గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల, యువత సహకారంతో కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. జవ్వాజి వంశీ, కుర్రి హరీష్, జవ్వాజి రవి ,చెన్నబోయిన ఉపేందర్, బొబ్బల విజయ్, కురసం భద్రయ్య, జవ్వాజి గణేష్, పుల్లారావు గ్రామ యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 20.



నేడు రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన ,దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ పండగ సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆమె అన్నారు. అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు ,ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని హరిప్రియ నాయక్ ఆకాంక్షి ంచారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని ఆమె పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.

# మానవత్వానికి మారు పేరు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు

**నర్సంపేట కండక్టర్ కుటుంబానికి రికార్డు స్థాయిలో రూ. 5,21,936 లక్షలు అందజేత**

**ఆర్టీసీలో హెల్పింగ్ హ్యాండ్స్ ఏర్పాటు : డాక్టర్ గొలనకొండ వేణు**

*మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఇటీవల నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా... యావత్తు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు రికార్డు స్థాయిలో మొట్ట మొదటి సారిగా ఆ కుటుంబానికి 5 లక్షల 21 వేల 936 రూపాయలను గొలనకొండ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం అందించి స్ఫూర్తిగా నిలిచారు. వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ నర్సంపేట డిపోలో గత 15 సంవత్సరాలుగా కండక్టర్ గా పని చేశాడు. జనవరి 20న అతను బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు. ఎంతో భవిష్యత్తు గల అట్టి యువకుడు చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అభం శుభం తెలియని ఇద్దరు చిన్న పిల్లలు ఆద్య (9), అభినవ్ (7), భార్య భవాని దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. వీరి యొక్క కుటుంబ పరిస్థితికి చలించిన అదే డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు తన ఫోన్ పే నెంబర్ తో రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్టీసీ వాట్సాప్ గ్రూపులలో చేరవేసి సహాయం కోరారు. దీనికి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మానవతమూర్తులు ముందుకు వచ్చి స్పందించారు. సుమారు 85 డిపోల నుండి 1,000 మందికి పైగా అత్యధిక సంఖ్యలో స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అంతే కాకుండా ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు కూడా స్పందించారు. వీరికి తోడు అద్దె బస్సు డ్రైవర్లు, ఇతరులు కూడా మానవత్వంతో ముందుకు వచ్చి ఔదార్యం చాటారు. 5 లక్షల రూపాయలను భవిష్యత్తులో రాజ్ కుమార్ కూతురు ఆధ్య పెళ్లి నిమిత్తం నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. మిగతా రూ. 21,936 రూపాయలను భార్య భవానికి అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రతి ఒక్కరికి వేణు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీలో హెల్పింగ్ హాండ్స్ ఏర్పాటు: డాక్టర్ గొలనకొండ వేణు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో " హెల్పింగ్ హాండ్స్ " ( ఆర్టీసీ ఉద్యోగుల ఆపన్న హస్తం ) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొలనకొండ వేణు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన "హెల్పింగ్ హ్యాండ్స్" రాష్ట్ర కమిటీని ప్రకటించారు. భవిష్యత్తులో క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలను లక్షల్లో ఆదుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. దీనికి ప్రతి నెల ఆర్టీసీ ఉద్యోగుల నుండి 50 రూపాయలను కోరుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ రావు, పెద్ది రవీందర్, యాసం రంజిత్ యాదవ్, ఎ. యుగేందర్, కంతేటి సుబ్బారావు, ఎన్ సి ఈ రాజు, సంతోష్ కుమార్ లకావత్, వై. నాగరాజు, ముత్యాల రవీందర్, కందికొండ మోహన్, వేమునూరి గణేష్, బొడిగె రాజు, మంద రాజు, నల్ల శ్రీనివాస్, జె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## ఇసుక ట్రాక్టర్లు సీజ్,కేసునమోదు

*నెల్లికుదురు,మార్చి 20,ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి మరియు మునగాల వీడుగ్రామాల శివారులో ఉన్న ఆకేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లు సీజ్ మరియు 5 గురు వ్యక్తులపై 1. వంగూరి వెంకటేష్ s/o ముత్తిలింగం 2. ధర్మారపు ఉమేష్ తండ్రి వెంకటయ్య 3. నిదానపల్లె ప్రవీణ్ తండ్రి వెంకన్న 4. పెరుమాండ్ల ప్రదీప్ తండ్రి సుధాకర్ 5. ఇస్సాంపెల్లి వెంకటేష్ s/o భిక్షం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలిపారు. బ్రాహ్మణ కొత్తపల్లి ఆకేరు వాగులో ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా ట్రెంచ్ చేయడం జరిగింది

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వ్యక్తి మృతి

*నర్సింహులపేట,మార్చి 20 ప్రభాతవార్త*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ముంగిమడుగు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన దప్పుకాటి నరేష్(41) కు రెండెకరాల పొలం ఉంది.రోజు మాదిరిగానే వ్యవసాయ బావి నుండి పొలానికి నీళ్ళు పెట్టడానికి ఫీజు పెడుతుండగా ఒకేసారి షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగింది.కొన ఊపిరితో ఉన్న బాధితుడుని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వారు తెలిపారు.బాధితునికి ప్రభుత్వం తరపు నుంచి సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

# మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి.

## .జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం**

*ప్రభాతవార్త సుబేదారి:*

జిల్లాలో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం,భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు, తదితర అంశాలను ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల/ నిర్మూలనపై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్లో బ్రాహ్మణుల ఊసే లేదు

**భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝు**

*నర్సింహులపేట,మార్చి20 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బ్రాహ్మణుల ఊసే లేదని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్య ప్రకాష్ మండిపడ్డారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..



బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.కమ్యూనిటీ అభివృద్ధి కొరకు పథకాలను రూపొందించాలని,గౌరవ వేతనం పెంపు,ధూప దీప నైవేద్యం కింద అర్చకుల కోసం రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు.వెనుకబడిన బ్రాహ్మణులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అందించి విద్యార్థులకు ప్రభుత్వ గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్లో ప్రవేశాలు,కాలేజీల్లో ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.బడ్జెట్ అంతా మోసమని చెవుల్లో పువ్వు పెట్టి ఆర్ గ్యారెంటీ ల పేరుతో మోసం చేసిందన్నారు.భట్టి బడ్జెట్ అంతా బోగస్ అని తేలిందన్నారు.

# అర డజన్ అబద్ధపు హామీలు....

**420 వేషాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ....**

**బిజెపి మాజీ అధ్యక్షురాలు రావు పద్మ హనుమకొండలో భారీ ర్యాలీ.**

**ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ...**

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నేతలు , జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**

*ప్రభాత వార్తా సుబేదారి:*

"అర డజన్ అబద్ధపు హామీలు.. 420 వేషాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సకల జనులను సర్వం మోసం చేసింది" అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు ధ్వజమెత్తారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నేడు హనుమకొండలో భారీ ర్యాలీ మరియు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాణి రుద్రమ్మ గారు హాజరైయ్యారు.హనుమకొండ అదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను గాలికొదిలేశారని, డి.ఏ. (దీతి) బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భూ భారతి పేరుతో నెలకొన్న గందరగోళాన్ని చక్కదిద్దడంలో ప్రభుత్వం విఫలమైందని, స్థానిక ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఓరుగల్లు నగర అభివృధి కొరకు స్మార్ట్ సిటీ, అమృత్, హృదయ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , టెక్స్టైల్ పార్క్ వంటి ఎన్నో పథకాలను ఇస్తే వాటిని అమలుచేయలేక నిర్వీర్యం చేసిన ఘనత ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంది.బీజేపీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తహసీల్దార్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

*దామెర మార్చి 20, ప్రభాతవార్త*

దామెర మండల కేంద్రంలో శుక్రవారం పేద ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండగ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి వరలక్షి ్మ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది ముస్లిం సోదరులకు వారి మత పెద్దల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. రంజాన్ పండుగ ఆధ్యాత్మికత, మనుషుల మధ్య ప్రేమ ఐక్యత పెంపొందిస్తుందని తెలిపింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎక్కువ సంఖ్య లో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్ రావు, దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నేం ప్రకాష్ రెడ్డి, ముస్లిం మత



## పాఠశాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు తప్పవు

### -ఎస్ఐ రఘుపతి

*ఖానాపురం,మార్చి 20, ప్రభాతవార్త*

పాఠశాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు తప్పవని ఎస్ఐ రఘుపతి అన్నారు. శుక్రవారం మండలంలోని బుదరావుపేట గ్రామంలో



జడ్పిహెచ్ఎస్ పరిధిలో పలు పాన్‌షాపులు తనిఖీ చేశారు. సుమారు రూ.5వేల విలువ గల పొగాకు ఉత్పత్తులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇకపై ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## నవోదయ కు ఎంపికైన విద్యార్థి

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*



గూడూరు కు చెందిన పాపని సాక్షి త్ రాం అనే విద్యార్థి జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రతిభను ప్రదర్శించి అందులో ప్రవేశానికి అర్హత సాధించాడు. నర్సంపేట లోని ఓ ప్రైవేటు విద్యాలయంలో చదువుకుంటున్న సాక్షి త్ రామ్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కోసం ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరై ప్రవేశార్హత సాధించాడని అతని తండ్రి శ్రీనివాస్ తెలిపారు.

# మంత్రి కొండ సురేఖ ఇల్లు ముట్టడించిన ఆశలు

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి.

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

*మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హనుమకొండలోని మంత్రి కొండా సురేఖ ఇల్లును ఆశాలు ముట్టడించారు.. రామ్ నగర్ లోని సుందరయ్య కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ఆశా లు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, ఆశల సమస్యలను పరిష్కరించాలని, సిఐటియు జిందాబాద్ అంటూ దారి పొడుగునా నినాదాలు చేస్తూ కొండ సురేఖ ఇంటికి చేరుకున్నారు... మంత్రి ఇంటి వద్ద భారీ కేడ్లను అమర్చి లోనికి వెళ్లకుండా సుబేదారి సిఐ, ఏసిపి ల పర్యవేక్షణలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, లోపలికి వెళ్లే ప్రయత్నం చేసిన సిఐటియు నాయకులు, ఆశలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో రెండు గంటలకు పైగా అక్కడే బయట నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకమైన నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్లో ఆశాలకు 18 వేతనం చెల్లించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని పోరాటాలు చేస్తున్న ఆశాలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని ఇది సరైనది కాదని ప్రజా ప్రభుత్వమని చెబుతున్న ముఖ్యమంత్రి పోరాటాలను అణిచివేయాలనే ఆలోచనను విరమించుకోవాలని సమస్యలను పరిష్కరించాలని రమేష్ కోరారు. ఆశాలకు గతంలో ఇచ్చిన హామీల ప్రకారం రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50వేలు మట్టి ఖర్చులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రసూతి సెలవులు, ఆదివారం, పండగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే జి.ఓ లను జారీ చేయాలని రమేష్ కోరారు.. ఎ.ఎన్.సి., పి.ఎన్.సి టార్గెట్స్ ను రద్దు చేస్తూ వెంటనే జి.ఓ. లను జారీ చేయాలన్నారు.. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ ఆశాలకు పెండింగ్ పారితోషికాలు, పి.ఆర్.సి ఏరియర్స్, లేప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలనీ,ఆశాలతో ఎన్.సి.డి ఆన్లైన్ పని చేయించకూడదు. స్పూటం డబ్బాలు మోయించకూడదనీ, ఫిబ్రవరి నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలనీ భవిష్యత్తులో పారితోషికాలు సకాలంలో చెల్లించాలనీ వారు డిమాండ్ చేశారు. ఆశాలను నాలుగవ తరగతి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని డిమాండ్ చేస్తూ మార్చి 28వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశాలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సిఐటియు నాయకులు సుంచు రాజేశ్వరి, బైరి శోభ, జనగాం శ్వేత, సిహెచ్ శ్రీవాణి, పద్మ, సిహెచ్ రాణి, రమ, కవిత, రజిత, ఈసంపల్లి శోభ, కరుణలత, లీల, పుష్ప, ప్రేమలత లతోపాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.




## హుస్సేన్ నాయక్ సోదరులకు ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శ

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

ఇటీవల పితృవియోగానికి గురైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సోదరులను జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య శుక్రవారం పరామర్శించారు. మండలంలోని మచ్చర్ల శివారు తార్య తండాకు చెందిన హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్



ఈ నెల 17 అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ రోజు నుండి పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హుస్సేన్ నాయక్ సోదరులను, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడంతోపాటు లచ్చు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య బిజెపి నేతలతో కలిసి తార్యా తండాను సందర్శించారు. లచ్చు నాయక్ కు నివాళులర్పించి హుస్సేన్ నాయక్ సోదరులను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీ సీతారాం నాయక్ తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అదే రోజు మహబూబాబాద్ మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కూడా లచ్చు నాయక్ కు నివాళులర్పించి హుస్సేన్ నాయక్ సోదరులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆరోజు పరామర్శించిన వారిలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్రు ఎల్లయ్య తదితరులున్నారు.

## గ్రామపంచాయితీ నిధుల గోల్ మాల్

*కొత్తగూడ మార్చి 20 ప్రభాత వార్త :*

మండలం ముస్మి గ్రామపంచాయతీలో భారీ అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ప్రజా ధనాన్ని కాపాడాల్సిన వారే దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కలిసి లక్షల రూపాయల నిధులను, ఉప సర్పంచ్ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షల రూపాయలను గోల్‌మాల్ చేశారన్న ఆరోపణలు మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి..ముస్మి గ్రామపంచాయితీలో అవినీతి అనకొండలు బుసలు కొడుతున్నాయి.గత పాలకులు చేసిన పనులకు సంబంధించిన బిల్లుల పేరుతో వచ్చిన నిధులను ప్రస్తుత సర్పంచ్, కార్యదర్శి అడ్డదారిలో కాజేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ సభ లేకుండా, ఎటువంటి అధికారిక తీర్మానాలు లేకుండా రాత్రికి రాత్రే నకిలీ తీర్మానాలు సృష్టించి నిధులను డ్రా చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



అంతేకాదు, ఉపసర్పంచ్ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఓటీపీ లు తీసుకుని ఆయన ప్రమేయం లేకుండానే లక్షల రూపాయలు డ్రా చేసినట్లు చెబుతున్నారు.201920 ఆర్థిక సంవత్సరంలో ముస్మి తండా, బోత్త వానిగూడెం ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల మరమ్మత్తుల పనులు చేసినట్లు మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేశారు. కానీ ఆ పనులు చేసిన వారికి ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదు.ఇటీవల గ్రామపంచాయితీకి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులలో భాగంగా రూ.1,05,576 డ్రా చేసి, అర్హులైన కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన డబ్బులను ఇతరుల ఖాతాల్లోకి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అభివృద్ధి పనుల పేరుతో వచ్చిన నిధులను దుర్వినియోగం చేయడం, పాత బిల్లుల పేరుతో కొత్త నిధులను స్వాహా చేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ

**పవిత్ర మాసం సహనానికి, సేవాభావానికి ప్రతీక**

**ప్రజలంతా సామరస్యంతో పండుగ జరుపుకోవాలని పిలుపు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో పాటించే కఠిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, చేసే దానధర్మాలు మనిషిలో సహనాన్ని, సేవాభావాన్ని మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం కలయికే ఈ పండుగ విశిష్టత అని ఆయన కొనియాడారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం మరియు ఐక్యతకు నిదర్శనమని, జిల్లాలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, సోదరభావంతో ఈ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షి ంచారు.

## చెట్టు నరికివేత పై అధికారుల అలసత్వం

**భూపాలపల్లి, మార్చి 20, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని సుభాష్ కాలనీ మిలీనియం క్వార్టర్స్ లో ఇటీవల హరితహారం లో పెంచిన ఓ చెట్టును సింగరేణి కార్మికుడు నరికివేసిన సంఘటన కలకలం లేపింది. ఈ విషయంలో అటవీశాఖ అధికారులు సింగరేణి ఫారెస్ట్ శాఖ అధికారులు సైతం ఈ విషయంలో ఫిర్యాదు వచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారంలో భూపాలపల్లికి చెందిన ఓ సింగరేణి అధికారి మరియు కార్మిక సంఘానికి చెందిన ఓ నాయకుడు చెట్టు నరికి వేసిన సింగరేణి ఉద్యోగికి వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు హరితహారం లో భాగంగా భూపాలపల్లి ఏరియాలో విరివిగా మొక్కలను నాటి సంరక్షి ంచడం జరిగింది కానీ మిలీనియం క్వార్టర్స్ లో గత కొన్ని సంవత్సరాల క్రితం పెట్టిన పెద్ద వృక్షాన్ని ఓ కార్మికుడు నిర్దాక్షి ణ్యంగా నరికి వేయడంతో అదే బ్లాక్ కు చెందిన కార్మిక కుటుంబాలు అటవీ సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే పరిస్థితి భూపాలపల్లి ఏరియాలో పెరిగిన చెట్లను విచ్చలవిడిగా నరికి వేసే అవకాశాలు ఉన్నాయి.

## బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి

**బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి**

**మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని బి ఆర్ టి యు జిల్లా కన్వీనర్ నాయిని రవి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు అంగన్ వాడి లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 18 వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పి లకు 10000 రూపాయల చొప్పున మున్సిపల్ కార్మికులకు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఈ సారి బడ్జెట్ లో 0.31 శాతం మాత్రమే, అంటే 998 కోట్లు మాత్రమే కేటాయించితే వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఒకపక్క కార్మికులు తమ వేతనాల కోసం సమ్మెలో జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సంక్షేమ బడ్జెట్ కాదు, మోసపూరిత బడ్జెట్ అని ఆవేదన ఆవేదన వ్యక్తం చేసాడు..

# లిల్లీ పూలతో భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన

**మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానములో "శ్రీ పరాభవ" నామసంవత్సర యుగాది (ఉగాది) నుండి శ్రీ భద్రకాళీ వసంత నవరాత్ర మహోత్సవములు ది. 19032026 గురువారం నుండి 27032026 శుక్రవారం వరకు అత్యంత వైభవోపేతముగా నిర్వహింపబడుతున్నాయి. వసంత నవరాత్రమహోత్సవములు శుక్రవారంతో రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ రెండవ రోజు కార్యక్రమములో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట అమ్మవారికి లక్ష లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున ముఖ్య అర్చకులు శ్రీ వెంకటనాగరాజ శర్మలు వేద విద్యార్థులు నిర్వహించారు. ఈ రోజు లక్ష పుష్పార్చనకు ఉభయదాతలుగా వరంగల్ ప్రముఖ





వ్యాపారి శ్రీ సురినేని నవీన్రావు, నీరజ దంపతులు వ్యవహరించారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనము నకు పోటెత్తారు. ఈ వసంత నవరాత్రు లలో అమ్మవారికి నిర్వహించు లక్ష పుష్పార్చన భక్తులు దర్శించు కొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత కోరారు. ఈ రోజు లక్ష పుష్టార్చన కార్య క్రమంలో ధర్మకర్తలు శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి గాండ్ల స్రవంతి, శ్రీ పాలడుగుల ఆంజనే యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించకపోవడం శోచనీయం

**రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్**

**మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



శుక్రవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టిన మేరకు ఆ బడ్జెట్లో రిటైర్డ్ ఉద్యోగుల కు చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించిన బడ్జెట్ లేకపోవడం రిటైర్డ్ పెన్షనర్లను బాధించడమే అవుతుంది అని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బకాయిల సాధన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరు దేవదాస్ అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ రిటైర్మెంట్ బకాయిల కొరకు వేయి కళ్ళతో ఎదురు చూస్తూ, నిత్యం పోరాటాలు చేస్తూ, మానసిక వేదనకు గురి అవుతూ, అనారోగ్యం పాలవుతూ, ఆసుపత్రులలో చికిత్స పొందుతూ చాలా మంది ఇప్పటికీ 83 మంది పెన్షనర్లు చనిపోయిన గాని ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులపట్ల ఏమాత్రం మానవత్వం లేకుండా మేము దాచుకున్న డబ్బులు మాకు ఇవ్వడానికి కూడా ఈ బడ్జెట్లో మాకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి మా బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని మేము అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ అనేక పోరాటాలు చేసినప్పటికీ 83 మంది చనిపోయినా గాని ప్రభుత్వం మాపట్ల దయా, కనికరం, మానవత్వం చూపకపోవడం చాలా దారుణమని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బకాయిల సాధన కమిటీ రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తున్నది. వివిధ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని చర్చ కొరకు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మేరకు ప్రత్యేకంగా చర్చ కొరకు వారికి అవకాశం కల్పించి దానిలో చర్చించి శాసనసభ, శాసనమండలి లో చర్చించి రిటైర్డ్ పెన్షనర్లకు మరియు కాబోయే రిటైర్డ్ పెరిషనర్లకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి ఏక మొత్తంలో రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బకాయిల సాదన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి దేవదాసు డిమాండ్ చేశారు.

## పిడుగుపాటుతో పూర్తిగా కాలిపోయిన ఇల్లు

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**బాధితుడు యాకుబ్ కి ఫోన్ చేసి అండగా హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 20**



జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని నర్సింగాపురం గ్రామ పరిధిలోని మొర్పుగడ్డ తండాలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేతావత్ యాకూబ్ నివాస గృహం పిడుగుపాటుకు గురై క్షణాల్లో అగ్నికి ఆహుతై పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న సామాను, గృహోపకరణాలు అన్నీ మంటల్లో కాలిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది. ఎన్నో సంవత్సరాల కష్టం, ఆశలు ఒక్క క్షణంలో బూడిదైపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు..ఈ ఘటన గురించి స్థానిక సర్పంచ్ భూక్య రమేష్ వెంటనే పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , బాధితుడు యాకూబ్ గారికి స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఆపద సమయంలో ధైర్యం కోల్పోయిన కుటుంబానికి వారు ఇచ్చిన పరామర్శ, ఓదార్పు మాటలు వారికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి..మీరు ఆందోళన చెందకండి.. నేను మీతోనే ఉన్నాను. మీ కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తాను అంటూ ఎమ్మెల్యే భరోసా కల్పించారు. వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కొత్త ఇల్లు మంజూరు చేయించేలా తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే అవసరమైన ఇతర సహాయాన్ని కూడా అందేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు..ఒక ప్రజాప్రతినిధిగా బాధలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం ఎంత ముఖ్యమో యశస్విని రెడ్డి మరోసారి చాటిచెప్పారు. విపత్కర పరిస్థితుల్లో వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పడం వారి సేవాభావాన్ని ప్రతిబింబిస్తోంది.. ఎమ్మెల్యే గారి ఈ మానవత్వపూర్వక చర్యపై స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తూ, ఇలాంటి నాయకత్వం తమకు ఉన్నందుకు గర్వంగా భావిస్తున్నారు.

# మండుటెండలో అల్లాడుతున్న వికలాంగుల కూలీలు

**- ఫోటో కోసం గంటల**

**కొద్ది పడిగాపులు**

**అధికారుల నిరక్ష్యం!**

**ఆత్మకూరు, ప్రభాత వార్త మార్చి 20:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వికలాంగ కూలీలు మండుటెండలో తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారు. పని పూర్తిచేసుకున్న తరువాత ఫోటో అప్లోడ్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సి రావడం వారి పరిస్థితిని మరింత దయనీయంగా మారింది. ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంతో పాటు పలు గ్రామాలలో వికలాంగ కూలీలు ఉదయం 8 గంటల నుంచి 11:30 వరకు కేటాయించిన పనులను పూర్తి



చేస్తున్నారు. అయితే ఫోటో తీసేందుకు రావాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు సమయానికి రాకపోవడంతో కూలీలు ఎండలోనే నిలబడి వేచి చూడాల్సి వస్తోంది. కనీసం ఐదు గంటల పాటు ఎదురు చూసినా అధికారులు కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. "మేము అసలే వికలాంగులం. మాపై ఈ విధంగా నిరక్ష ్యం చూపించడం ఎంతవరకు సమంజసం?" అని గ్రూపు మేట్ పావుశెట్టి రమేష్ ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉదయం ఒకసారి వచ్చి ఫోటోలు తీసి, మళ్లీ మధ్యాహ్నం రావాలని చెప్పడం వల్ల రోజుకు రెండుసార్లు మండుటెండలో రావాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు. పై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని పూర్తయిన వెంటనే ఫోటోలు తీసి అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, వికలాంగ కూలీలను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు కోరుతున్నారు.

# యువత అన్నిరంగాల్లో రాణించాలి

ఘనంగా యువ మండల్ వికాస్ అభ్యాన్ ఆధ్వర్యంలో

ఆటవస్తులు అందజేత



**మంగపేట మార్చి20, ప్రభాతవార్త.** క్రీడాకారులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మంగపేట ఎమ్మార్వో తోట రవీంధర్ అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని, చుంచుపల్లి గ్రామంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో తోట రవీంధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్ళెబోయిన కిరణ్ అధ్యక్షతన పలు గ్రామాలు వాగొడుగూడెం, చుంచుపల్లి,లక్ష్మీనర్స పురం, రమణక్కపేట, తిమ్మంపేట గొల్లగూడెం, కోడిశెల, లక్ష్మీపురం, జానంపేట గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఆటవస్తుల కిట్లు అందజేయడం జరిగింది. ఆటలు మానసిక ఉల్లాస కలిగిస్తూ,నూతన స్నేహభావం ఏర్పడుతుందని అన్నారు.సమాజంలో మార్పు రావాలంటే యువత ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చేటు వంటి బెనిఫిట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే మండల పరిధిలో స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు రావాలని మరియు డ్రగ్స్ పైన విద్యార్థిని విద్యార్థులు యూత్ యువజన సంఘాలు అవగాహన కలిగి ఉండాలని తీసుకోవడం వల్ల ప్రాణానికి ఆరోగ్యకరమని తెలియజేస్తూ అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని యువజన సంఘాలకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి నూనె రాజు,ఊసం కృష్ణవేణి, పూణెం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకల పంపిణీ

ప్రభాత వార్త వాజేడు



రంజాన్ కానుకలను శుక్రవారం మండల కేంద్రంలోని మజీద్ ప్రాంగణంలో తాసిల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లింలను వారికి రంజాన్ సందర్భంగా కానుకలను ఇస్తుందని ప్రభుత్వం ముస్లిం లను గౌరవిస్తూ వారి పండగలకు కానుకలు ఇవ్వడం శుభసూచకమని అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు మండల వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలని కోరారు. ముస్లింలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. మండల వ్యాప్తంగా ముస్లిం కుటుంబాలకు 50 కానుకలు వచ్చినట్లు పేద ముస్లింలకు ఈ కానుకలు ప్రభుత్వం తరఫున ఇస్తున్నట్లు తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, యూత్ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, ముస్లిం పెద్దలు షేక్ దావూద్, షేక్ మజీద్, షేక్ ఖాజావలి, ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోదెబోయిన నాన బాబు, తదితరులు పాల్గొన్నారు

# పేదింటి బిడ్డకు అండగా నిలబడి, దాతృత్వాన్ని చాటుకున్న రేగ కళ్యాణి

ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 20 :

మండల కేంద్రంలోని జెడ్.పి.ఎస్.ఎస్. ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న పేదింటి విద్యార్థిని కర్ల శ్రీజ ను ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి అక్కున చేర్చుకుని, అండగా నిలబడి, పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, దుస్తులు, అలాగే 50 కేజీల బియ్యాని పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న కర్ల శ్రీజ అనే విద్యార్థిని



కుటుంబం చాలా పేద కుటుంబం అని, తండ్రి మరణించారని, తల్లి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించలేకపోతున్నది అని తెలిసి, వెంటనే చలించిపోయానని, పేదరికం ఎప్పుడూ చదువుకు అడ్డం కాకూడదని, వెంటనే ఆ విద్యార్థినికి పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, వేసుకోవడానికి నాలుగు జతల దుస్తులు, వారి కుటుంబానికి నెలకు సరిపడ 50 కేజీల బియ్యం అందించానని అన్నారు. అలాగే ఆ బాలికకు అండగా ఉండి భవిష్యత్తులో ఆమె చదువుకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు చేసిన సహాయమే నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అని అన్నారు. కర్ల శ్రీజ అనే విద్యార్థి మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత హోదాలో నిలవాలని, ఏటూరునాగారం మండలానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిటమట రఘు, రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, ఆత్మ డైరెక్టర్ సయ్యద్ ముస్తఫా, మేడారం డైరెక్టర్ గీకురు భాగ్య, మండల నాయకులు గంపల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగకు ఏర్పాట్లు పూర్తి

కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ముస్లిం సోదరుల పవిత్ర పండగ రంజాన్ కోసం పట్టణంలోని వెంకట్రావుపేట ఈద్గా వద్ద ఏర్పాట్లు పూర్తి అయినట్లు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈసందర్భంగా వెంకట్రావుపేట వద్ద గల ఈద్గా ఈద్ స్థలాన్ని, ఏర్పాట్లను జువ్వాడి కృష్ణారావు,సిఐ అనిల్ కుమార్,ఎస్ ఐ కిరణ్ కుమార్ లు శుక్రవ్నార పరిశీలించారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..రంజాన్ పండగ కోసం ఎన్నడూ లేని విధంగా ఈద్గా వద్ద ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని,ప్రభుత్వం అధిక నిధులు మంజూరి చేసి,పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు ముఖిమ్,అజీమ్,మహేష్, అక్తర్ జానీ, రైసొద్దీన్, వకీల్,కొమిరెడ్డి లింగారెడ్డి, నజీమ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడే సూచికల బోర్డు ఏర్పాటు

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త** మెట్ పల్లి కోర్టు భవనాల్ని సూచిస్తూ ఏర్పాటు చేసిన బోర్డుని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ కోర్టుకు వచ్చే ప్రజలకు ఉపయోగ పడే సూచిక బోర్డు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కోర్టుకి ఉపయోగపడే పనుల్ని చేయడంలో బార్ అసోసియేషన్ ముందు ఉండటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, మహిళా ప్రతినిధి ఆకుల మానస, ఈసి సభ్యులు కట్టా నర్సా గౌడ్, మన్నె గంగాధర్, గురిజెల గోపి, సీనియర్ సూపరేంటెండెంట్ మురళి మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# యువ మండల్ వికాస్ అభ్యన్ కార్యక్రమం

## తహసీల్దార్ రవీందర్.

**మంగపేట మార్చి20, ప్రభాత వార్త.** ఘనంగా యువ మండల్ వికాస్ అభ్యాన్ కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువ మండల్ వికాస్ అభ్యన్ కార్యక్రమం నిర్వహించి శుక్రవారం ముగింపు కార్యక్రమం మంగపేట మండలలోని చుంచుపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది అని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్ళే బోయిన కిరణ్ తెలిపారు. ముఖ్య అతిథిలుగా మంగపేట తహసీల్దార్ రవీందర్ వానవాసి కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ యువ మండల్ వికాస్ అభ్యాన్ ద్వారా యూత్ మరియు యువజన సంఘాలు అభివృద్ధికి ఎంతో గాను పాటుపడతాయని అలాగే వివిధ గ్రామాలలో ఉన్నటువంటి యువత యువజన సంఘాలుగా ఏర్పడి వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ వారు కూడా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చేటువంటి బెనిఫిట్స్ ను కూడా మీరు అందిపుచ్చుకోవాలని వారు అనడం జరిగింది. అలాగే మండల పరిధిలో స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు రావాలని మరియు డ్రగ్స్ పైన విద్యార్థిని విద్యార్థులు యూత్ యువజన సంఘాలు అవగాహన కలిగి ఉండాలని తీసుకోవడం వల్ల ప్రాణానికి ఆరోగ్యకరమని తెలియజేస్తూ అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని యువజన సంఘాలకు తెలియజేయడం జరిగింది అనంతరం వివిధ 10యువజన సంఘాలకు కేటాయించినటువంటి మైభారత్ స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మరియు పెద్ద సంఖ్యలో యువత మరియు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 15 సోలార్ లైట్లు

## గాంధీ నగర్ సర్పంచ్ నిర్మల



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలం లోని గాంధీనగర్ గ్రామపంచాయతీ లో యునైటెడ్ వె ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో సహకారంతో గ్రామంలో శుక్రవారం 15 ఎల్ఈడి సోలార్ లైట్లు వీధులలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్, నిర్మల మాట్లాడుతూ,గాంధీనగర్ గ్రామ వీధుల్లో వెలుగులు నింపేలా సోలార్ ప్యానల్ తో కూడిన లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా కరెంటుతో పని లేకుండా గ్రామాల్లోని వీధి దీపాలు వెలగడానికి ఉపయోగ పడుతున్నాయని, ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమం ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ కందూరి రాములు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో ములుగు కోఆర్డినేటర్ ల్యాగల రాజు, ఉపసర్పంచ్ వల్లపు మహేష్, కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, తేజావత్, హుని , లాకావత్, ఈర్య, రామావత్ సంధ్యా బిక్షపతి, భూక్య మంజుల రవి, లిక్కి కుమారస్వామి, గ్రామ పెద్దలు, భూక్య సుఖ్య, బానోత్ బాలు, బానోత్ లాలు, భూక్య శ్రీను, లావుడియా హరి, లావుడియా బాలు,లిక్కి మల్లయ్య, పచ్చిపాల శ్రీశైలం, మారబోయిన రవీందర్, పెద్ద బోయిన నరసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన మున్నూరుకాపు సంఘం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 13 వ కౌన్సిలర్ గా ఎన్నికైన గుడికందుల అజయ్ ని రేగుంట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు.వార్డులో మంచినీటి సమస్య,స్మశాన వాటిక సుందరీకరణకు కృషి చేయాలని కోరారు.సంఘం అధ్యక్షులు న్యావనంది రఘు, గంగారం, రాజేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు